# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 4, సంచిక 9 | ఆగష్టు, 2024 | పుటలు 24

## ఈ సంచికలో...



| | |
|---|---|
| 2 | సమాజ వార్తవాహిని |
| 3-4 | కీర్తి కిరీటాలు |
| 5 | సంపాదకీయం |
| 5 | ముఖాముఖీ |
| 6 | బహిరంగ వేదిక |
| 7-8 | ఆలంబన క్షేత్రం |
| 9-14 | ఆంధ్ర ప్రదేశ్ |
| 15 | తెలంగాణ |
| 15 | మహారాష్ట్ర |
| 16-17 | కలం స్నేహితులు |
| 18 | వివాహ వేదిక |
| 19 | శిష్టకరణ ఉద్యోగార్థులు |
| 20 | భువన కరణం |
| 21 | ఆరోగ్యమస్తు |
| 21 | మన సంపదలు |
| 22 | మీ మాట! |
| 23-24 | ఐక్యవేదిక విశేషాలు |



## ఐక్యతతో వికసిస్తాం, విభజనతో నశిస్తాం



అఖిల భారత శిష్టకరణం సంఘం (AISKA) వయసు 99 ఏళ్ళు....తెలుసా? 1925లో ఏర్పాటైన వ్యవస్థాపక పితామహులు బ్రిటీష్ పాలనలో భారతదేశంలో అఖిల భారత శిష్టకరణం సంక్షేమ సంఘాన్ని స్థాపించడానికి చాలా కష్టపడ్డారు, అనేక ప్రతిబంధకాలను ఎదుర్కొంటూ, మన సమాజానికి సేవ చేయాలనే ఉత్సాహంతో మరియు అభిరుచితో. వారికి ఆర్థిక, కమ్యూనికేషన్ సాధనాలు లేదా ఇతర వనరులు లేవు. మద్రాసు (ప్రస్తుతం చెన్నై TN) నుండి ప్రచురితమైన ప్రముఖ తెలుగు దినపత్రిక ఆంధ్రపత్రికలో వారు కళింగ ఆంధ్ర స్థానాల్లో కాలానుగుణంగా భౌతిక సమావేశాలను నిర్వహిస్తూ, ప్రొసీడింగ్‌లను (ఫోటోలు లేవు) ప్రచురించేవారు.

AISKA మొట్టమొదట 1947లో బెర్హంపురం (గంజాం జిల్లా, ఒరిస్సా)లో రిజిస్టర్ చేయబడింది. హైదరాబాద్ రాజధానిగా 1953-56లో AP రాష్ట్రం ఏర్పడింది. 1965లో హైదరాబాద్‌లో APSKA ఏర్పడింది. మమ్మల్ని BCలుగా చేర్చారు, కానీ తర్వాత పరిణామాలు అనేక ఒడిదిడుకులను చూశాయి.

ఈ రోజు, మనం అనేక మంది నాయకులతో క్రాస్ రోడ్స్‌లో ఉన్నాము, వివిధ రాష్ట్రాలలో 50కి పైగా సంఘాలు రిజిస్టర్ చేసినవి చేయనివి, సంస్థల్లో డూప్లిసిటీ, ఈ పరిస్థితిలో ఖచ్చితంగా మంచి నిర్మాణాత్మక సమాఖ్య (ఫెడరల్ సెటప్) మరియు బలమైన ఆర్థిక వ్యవస్థను కోరుకుంటున్నాము. అడ్హాక్ విధానం లేదా విభజించబడిన నాయకత్వం అస్సలు వాంఛనీయం కాదు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రాజ్యమేలుతోంది మరియు ఫేస్ బుక్, వాట్సాప్, యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్ మొదలైన సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు మనందరికీ విపరీతంగా సౌకర్యాలు కల్పిస్తున్నాయి.

డాట్‌లను కనెక్ట్ చేయడం మరియు ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న అన్ని శిష్టకరణాలను నెట్‌వర్క్ చేయడం ఈనాటి అవసరం. విభేదాలను పక్కనపెట్టి మనమందరం పటిష్టమైన బంధం కోసం కలిసి రావాలి.

*- డాక్టర్ చౌదరి ప్రసాద్,*

*బెంగళూరు.*

## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటే అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే.

ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).

www.skiv.online

# సమాజ వార్తవాహిని

## శిష్టకరణం మెరిటోరియస్ విద్యార్థుల అవార్డు ప్రదానోత్సవానికి ఇంటిమేషన్

ప్రియమైన సభ్యులు/ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు,

SSC మరియు HSC / ఇంటర్మీడియట్ యొక్క ప్రతిభావంతులైన శిష్టకరణం విద్యార్థులందరికీ శుభాకాంక్షలు.

AISKA / SSS, హైదరాబాద్‌కు 8 భారతీయ రాష్ట్రాలు మరియు 1 దోహా, ఖతార్ (విదేశాలు) నుండి 80 దరఖాస్తులు అందాయని మీతో పంచుకోవడంలో మేము ఎంతో సంతోషిస్తున్నాము. మెరిట్ ఆర్డర్ ప్రకారం పరిశీలన మరియు ప్రాసెసింగ్ తర్వాత, బోర్డు వారీగా మరియు రాష్ట్రాల వారీగా, 15 మంది SSC మరియు 5 HSC విద్యార్థులను సత్కరించాలని కమిటీ నిర్ణయించింది. ఈవెంట్‌కు హాజరు కావడానికి మరియు స్వీకరించడానికి వ్యక్తిగత సమాచారం ఫోన్ / వాట్సాప్ సందేశం ద్వారా పంపబడుతుంది.

- వీఐపీలచే సన్మానం
- నగదు అవార్డులు
- ప్రశంస పత్రాలు
- ఈ అవార్డు గ్రహీతలకు (విద్యార్థులకు మాత్రమే) 2వ స్లీపర్ క్లాస్ (నాన్ A/c) రైలు ఛార్జీ తిరిగి చెల్లించబడుతుంది.
- అతిథులందరికీ (విద్యార్థులు మరియు తల్లిదండ్రులు) ఉచిత బస మరియు రుచికరమైన ఆహార ఏర్పాట్లు చేయబడతాయి.
- ఆంధ్రప్రదేశ్‌లోని పాయకరావుపేట/తునిలో 4 ఆగస్టు 2024 ఆదివారం ఉదయం 11.00 గంటలకు కార్యక్రమం ఉంటుంది. చిరునామా మరియు స్థానం త్వరలో పంపబడుతుంది.
- అందరూ పాల్గొని, మన యువ మరియు తెలివైన విద్యార్థుల విజయాన్ని ప్రోత్సహించాలని మరియు పంచుకోవాలని అభ్యర్థిస్తున్నాము.

శుభాకాంక్షలు

*- డివి కృష్ణారావు శిష్టకరణం*
*ప్రెసిడెంట్ AISKA & SSS, హైదరాబాద్*



**ప్రతిభ చూపిన విద్యార్థులు**

1) బుడుమూరు స్ఫూర్తి డాటరాఫ్ బి నవీన్
2) సింగుమహంతి గాయత్రి డాటరాఫ్ వెంకటగోపాల్
3) గంధ్రేటి ప్రవల్లిక డాటరాఫ్ జి ఆర్ యస్ యన్ మూర్తి
4) మంత్రి రమిత డాటరాఫ్ యమ్ యస్ యన్ మూర్తి
5) సాయిహర్షవర్ధన్ పట్నాయక్ సన్నాఫ్ శ్రీనివాసరావు పట్నాయక్
6) సోనమ్ సాయి డాటరాఫ్ శ్రీసత్యసాయి శ్రీకాంత్
7) సదాశివుని సాయి మేఘజ్ సన్నాఫ్ జగదీష్
8) కుప్పిలి గుణసాయి శశాంక్ వర్ధన్ సన్నాఫ్ ప్రవీణ్ వర్ధన్
9) రావుపల్లి సాయిమానస్ సన్నాఫ్ బలరాం
10) కొండవలస లక్ష్మీనారాయణ సన్నాఫ్ కళ్యాణ్ చంద్
11) బాసంగి వెంకటసాయి సూర్యకౌశిక్ సన్నాఫ్ బి పి యస్ కిరణ్ కుమార్
12) అల్లువాడ గురుచరణ్ సన్నాఫ్ శ్రీనివాసరావు
13) కంఠిమహంతి సాత్విక డాటరాఫ్ శ్రీనివాస్
14) ఉరిటి ఉమాలక్ష్మి డాటరాఫ్ తారకేశ్వరరావు
15) ప్రతాపరావు చిన్మయి డాటరాఫ్ శ్రీనివాసరావు
16) బలివాడ హర్షిత డాటరాఫ్ శ్రీజయచంద్ర
17) కరకవలస ప్రమీలారాణి డాటరాఫ్ తిరుమలరావు
18) రఘుపాత్రుని నేహా డాటరాఫ్ రాజేష్
19) డి పుర్వీ డాటరాఫ్ సంతోష్ కుమార్
20) బలివాడ హర్షిక డాటరాఫ్ ఆనందరావు

## వివాహ పరిచయ వేదిక - అవగాహన

ప్రస్తుత సమాజంలో వివాహం చేయాంటే మంచి సంబంధం వెతకడం ఎంతో ప్రయాసతో కూడినదిగా తయారైంది.

పూర్వపు రోజుల్లో వివాహాది శుభ కార్యాలకు ఇంకా అమ్మమ్మ తాతాగారి ఇత్యాది ఇళ్ళకు కార్తీక వనభోజనాలకూ పిల్లలను తీసుకొని మరీ వెళ్ళేవారు 60 శాతం సంబంధాలు అక్కడే కుదిరిపోయేవి. మిగిలినవి మన పురోహితులుద్వారా లేదా చిన్నపుటి నుండి అనుకునే మేనరికాలు వగైరాతో జరిగిపోయేవి

ఇప్పుడు పూర్తిగా పరిస్థితి మారిపోయింది పిల్లలు మాట వినడం లేదు, రావడంలేదు అనే పరిస్థితికి చేరిపోయాం. అటువంటి పరిస్థితి లో బంధువులు ద్వారా లేదా మద్యవర్తిత్వం ద్వారా అనివార్యమైంది. అది కొందరికి జీవనోపాదిగా వృత్తిగా కూడా మారిపోయింది.

ఇటువంటి పరిస్థితి లో పటిష్ట నాయకత్వంతోపాటు బాధ్యత గలిగిన కార్యవర్గాలు ఉన్న కొన్ని సంఘాలు **వివాపరిచయవేదికలు** ఏర్పాటు దిశగా కార్యాచరణ ప్రారంభించాయి.

**వివాహ పరిచయ వేదిక - కార్యక్రమం**

వివాహ పరిచయ వేదిక లో ప్రధానంగా తల్లిదండ్రులు తమ పిల్లల (వధూవరుల) వివరాలు తో హాజరు కావాలి. సంఘాలు అడిగిన పూర్తి వివరాలు (ఫార్మేట్ లో) అందించి, హాలులో కూర్చుంటే ప్రతి తల్లిదండ్రులను వేదికపై ఆహ్వానించి వారిని మిగిలిన తల్లిదండ్రులకు పరిచయం చేసినపుడు తమ పిల్లలకు సరిపడా సంబంధాలు నోట్ చేసుకొని వీలైతే అక్కడే వారితో మాట్లాడుకునే వెసులుబాటు ఉంటుంది.

**సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్** వారు 2011 లో ప్రారంభించిన ఈ కార్యక్రమంలో మొదటి ఐదేళ్ళలో ప్రతి ఏటా 20 నుండి 30 సంబంధాలు అదే వేదికనాడు కుదిరిన సంధర్భాలు ఉన్నాయి.

అటు తల్లిదండ్రులు ఇటు సంఘ పెద్దలు సంతృప్తి చెందేవారు కానీ తర్వాత కాలంలో పరిస్థితి లో మార్పు వచ్చింది.

**ఏంటి ఆ మార్పు?**

వివాహ పరిచయవేదిక నాడు కొన్ని బలమైన కారణాలతో హాజరు కాలేని కొంతమంది తల్లిదండ్రులు తమ అసహాయ స్థితి తెలియజేస్తూ వారికి అవసరమైన వివరాల కోసం సంఘాల నాయకులను అర్థించడం ప్రారంభించారు. ప్రతి వారికీ అలా వివరాలను ఇవ్వడం శ్రమతో సమయంతో కూడిన విషయం కావడం వల్ల వేదికలో సేకరించిన వివరాలను పుస్తక రూపంలో ముద్రించి అవసరమైన వారికి ఇవ్వడం ప్రారంభించారు.

**అక్కడే మొదలైంది అసలు సమస్య**

ఎప్పుడైతే పుస్తకాలు తయారౌతున్నాయో తల్లితండ్రులకు మరి వివాహ పరిచయ వేదిక కు వచ్చేందుకు సమయం దొరకడం లేదు. సంఘాలకు వివరాలు చేరేలా చూడడం, పుస్తకం తీసుకొనేలా ప్రయత్నం చేయడం. ఇది ఒక ప్రహసనం అయిపోయింది.

సంఘాలకు వివరాలు అందించడంలో కూడా వారు స్వయంగా ప్రయత్నించడం లేదు. వారి బంధువులు లేదా మధ్యవర్తులకు బాధ్యత అప్పగించేస్తున్నారు. వారు వివరాలు అందించడంలో వారికున్న అవగాహన మేరకు తప్పులతో లేదా పూర్తి వివరాలు లేకుండానే ఇచ్చేస్తున్నారు

**అన్నిటికన్నా అతి ముఖ్యం ఫోన్ నెంబర్**

ఈ వివరాలతో అత్యంత ముఖ్యమైనది ఫోన్ నెంబరు. ఈ నెంబరు వధూవరుల వివరాలు పూర్తిగా తెలిసి సంబంధాలు కుదుర్చుకునేందుకు నిర్ణయం తీసుకోగలిగిన బాధ్యత కలిగిన వ్యక్తిదై ఉండాలి. కానీ బంధువుల లేదా మధ్యవర్తుల ద్వారా వచ్చే వివరాల్లో అది కొరవడి ఏదో ఒక నెంబరో లేదా వారి నెంబరో ఇచ్చేస్తున్నారు.

అందువల్ల మరిన్ని వివరాలకోసం ఫోన్ చేసే వ్యక్తులు సరైన వివరాలు రాక మరేదో మాట్లాడడం వల్ల విచిత్ర పరిస్థితి ఎదురౌతుంది. ఈ కారణంగా కూడా అనేక సంబంధాలు చేజార్చుకున్నవారున్నారు.



చివరకి సరైన వివరాలు అందించలేదని సంఘాలను తప్పు పట్టిన పెద్దలు ఉన్నారు.

**సమస్య పరిష్కారం**

సంఘాల కార్యవర్గ సభ్యులు రెండు నెలలపాటు ఎంతో విలువైన సమయం కేటాయించి వ్యయప్రయాసలతో (ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు కూడా శలవులు పెట్టి ) **మన పిల్లల వివాహాలకోసం** ఓ వేదికను ఏర్పాటు చేస్తే మన బాధ్యత (పిల్లల పెళ్ళి) కోసం ఓ రోజు కేటాయించలేమా! హాజరు కాలేమా! ఓ గంట కేటాయించి మేలు చేయలేమా!

**మన పిల్లల కోసమే కదా**

**కొంచెం ఆలోచించండి**

**వివాహ పరిచయ వేదిక** రోజున మీ పూర్తి సమయం కేటాయించండి

ప్రారంభం నుండి ముగిసే వరకూ వేదికలోనే ఉండండి సహాయంగా ఒకరిని తీసుకెళ్ళండి (తల్లిదండ్రులు అయితే ఇంకా మంచిది) భోజన విరామ సమయం లేకుండా కొనసాగుతుంది అప్పుడు ఒకరు వెళ్ళి మరొకరు ఉండొచ్చు **సీతమ్మధార** లాంటి సంఘాలు వేదికలోనే భోజన ఏర్పాటు చేసే సంధర్భాలు ఉన్నాయి

ప్రయత్నించండి

**తప్పకుండా మీకు ఓ మంచి సంబంధం కుదురుతుంది**

***- గొడబ గౌరీ ప్రభాకర్ దాస్***
***అద్యక్షులు***
***విశాఖపట్నం జిల్లా శిష్టకరణం అసోసియేషన్***

# కీర్తి కిరీటాలు

## ప్రభుత్వ ఉద్యోగుల అధ్యక్షులుగా శ్రీ సుధాకర్ ఎన్నిక

ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు, విజయనగరం జిల్లా శిష్టకరణ సంక్షేమ సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ బగ్గాం సుధాకర్ పట్నాయక్ గారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గజపతినగరం తాలూకా శాఖ అధ్యక్షులుగా 3 వ సారి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. వారికి విజయనగరం జిల్లా శిష్టకరణ సంక్షేమ సంఘం తరపున అధ్యక్షులు ఎం.పి. గౌరీశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రేగ సురేష్ (గోవింద), కోశాధికారి వి. వెంకటేశ్ మరియు కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలియజేసారు.



## డా. ఉమాగాంధీకి ఫ్రెండ్ షిప్ ఫోరమ్ ఆఫ్ ఇండియా

విశాఖపట్నానికి చెందిన మన శిష్టకరణ ప్రముఖ ఉపాధ్యాయిని, రాష్ట్రపతి అవార్డు గ్రహీత అయిన శ్రీమతి డా. మురహరిరావు ఉమాగాంధీ గారికి న్యూఢిల్లీకి చెందిన ఫ్రెండ్ షిప్ ఫోరమ్ ఆఫ్ ఇండియా వారు రెండు ప్రతిష్ఠాత్మక అవార్డులైన లీడింగ్ ఎడ్యుకేషనిస్టు ఆఫ్ ఇండియా మరియు భారత ఎక్స్ లెన్స్ అవార్డు లను ప్రదానంచేశారు. వీరికి అవార్డులను పోస్టుద్వారా పంపించారు. ఈ విషయం 14-7-2024 నాటి ప్రముఖ దినపత్రిక ఈనాడులో వార్తగా ప్రచురించారు. వీరికి అభినందనలు తెలియజేద్దాం.




## లయన్స్ క్లబ్ కోశాధికారిగా శ్రీ బలివాడ సత్యారావు ఎన్నిక



గాజువాక శిష్టకరణ సంఘ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ శిష్టకరణ సాధికారిక సమితి విశాఖపట్నం జిల్లా కన్వీనర్, మానవతా స్వచ్ఛంద సంస్థ ప్రధానకార్యదర్శి ఇంకా ఎన్నో సంఘాల్లో ప్రధాన భూమిక పోషిస్తున్న శ్రీ బలివాడ సత్యారావు గారు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన గాజువాక లయన్స్ క్లబ్ కార్యవర్గంలో కోశాధికారిగా ప్రమాణ స్వీకారం సందర్భంగా శుభాకాంక్షలు.

## స్టార్ వాకర్స్ క్లబ్ వారి మెమెంటో బహుకరణ

8-7-2024 నాడు శ్రీకాకుళం పట్టణంలో స్టార్ వాకర్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో జరిగిన ఒక కార్యక్రమంలో శిష్టకరణ ప్రముఖులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు (వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్టు-102 యొక్క ఫస్టు గవర్నర్) గారిని మెమెంటోతో ఘనంగా సన్మానించారు. వీరికి అభినందనలు తెలియజేద్దాం.



## ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన లో శిష్టకరణాలు

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గౌరవనీయులు శ్రీ పోతుమహంతి నారాయణ, జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎన్నికైన శ్రీ పక్కి వేణుగోపాల్ మరియు శ్రీ గొడబ రాంబాబు, ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా ఎన్నికైన శ్రీ మానాపురం సురేష్ గార్లకు శుభాకాంక్షలు.

## రోటరీ క్లబ్ ఆఫ్ గాజువాక స్టీల్ సిటీ అధ్యక్షులు గా శ్రీ తిరుపతిరావు



గాజువాక శిష్టకరణ సంఘ కార్యదర్శి, తెలుగుదేశం పార్టీ శిష్టకరణ సాధికారిక సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు, మానవతా స్వచ్ఛంద సంస్థ ప్రాంతీయ కార్యదర్శి, గాంధీనగర్ రెసిడెన్షియల్ అసోసియేషన్ ట్రెజరర్, గాంధీనగర్ శివాలయం ఆలయ కమిటీ సంయుక్త కార్యదర్శి, ప్రైవేట్ సెక్యూరిటీ ఏజన్సీ మరియు హౌస్ కీపింగ్ ఉత్తరాంధ్ర చీఫ్ కో-ఆర్డినేటర్, ఇంకా అన్నింటా సేవలందిస్తున్న శ్రీ బాసంగి తిరుపతిరావు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన రోటరీ క్లబ్ ఆఫ్ గాజువాక స్టీల్ సిటీ అధ్యక్షులు గా ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా శుభాకాంక్షలు.

## అల్మా మేటర్ AITAM కాలేజీ ద్వారా సన్మానం

విశాఖపట్నం తెలుగు వెబ్ గురు టెక్నాలజీస్ OPC ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపక డైరెక్టర్ మరియు సీఈఓ శ్రీ దబ్బిరు సంతోష్ రాజు (వంశధారా ప్రాజెక్ట్ టెక్కలి నుండి రిటైర్డ్ దబ్బిరు వెంకటేశ్వరరావు కుమారుడు) ను తన విద్యాసంస్థ AITAM కాలేజీ, టెక్కలి ద్వారా 8 వ పట్టభద్రుల దినోత్సవంలో ప్రముఖ మాజీ విద్యార్థిగా సన్మానించబడిన సందర్భంగా అభినందిద్దాం.



# కీర్తి కిరీటాలు

## డా. జీ.ఎస్ పట్నాయక్ నేతృత్వంలో ఒలింపిక్స్ కు బృందం

పారిస్ ఒలింపిక్స్ లో భారత జట్టుకు నాయకత్వం వహించడానికి ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ ప్రధాన పోషకులు డా. జి.ఎస్. పట్నాయక్ నామినేట్ చేయబడ్డారు. అభినందనలు. భారతదేశంలోని శిష్టకరణం అసోసియేషన్స్ మరియు ప్రపంచ శిష్టకరణ కుటుంబం ఆయనను చూసి గర్విస్తుంది.




## ఈనాడు దినపత్రికలో బహుముఖప్రజ్ఞాశాలి మేజిక్ సాగర్




నరసన్నపేట మండలం వి.యన్ పురం (తర్రవానిపేట) వాస్తవ్యులు, టివి మరియు సినీనటులు, మెజీషియన్, వెంట్రీలాక్విస్ట్, మన శిష్టకరణప్రముఖ కళాకారుడు అయిన శ్రీ నందిగాం హరి భాస్కరరావు (మేజిక్ సాగర్ గా ప్రసిద్ధులు) గారిగురించి ఇటీవల ఈనాడు దినపత్రికలో బహుముఖ ప్రజ్ఞాశాలి అంటూ వారి ఫోటోలతోకూడా చక్కని వ్యాసం వేశారు. అందువలన ఈనాడు పాఠక లోకానికి వీరి ప్రజ్ఞ గురించి తెలిసింది. వీరి మేజిక్ షోలు, వెంట్రిలాక్విజం (మాటాడే బొమ్మ) కార్యక్రమాలు వివాహాది శుభకార్యాలలో చాలామంది ఏర్పాటుచేస్తున్నారు. వీరి ప్రోగ్రాంను మన ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం మరియు స్థానిక శిష్టకరణ సంఘాల సమావేశాలలో కూడా ఏర్పాటు చేయగా చూడడం జరిగింది. ఆహూతులను ఆకట్టుకొనే విధంగా మేజిక్ షో, మాటాడే బొమ్మ నిర్వహించారు. వీరికి అభినందనలు.

మన శిష్టకరణాలవారెవరైనా వీరి ప్రోగ్రాం ఏర్పాటు చేసుకోవాలనుకుంటే వారి నెంబరు 9949710457 కు సంప్రదించగలరు. మనవారికి మిగిలిన వారికన్నా తగ్గించి తీసుకుంటారు.

## శిష్టకరణం దంపతులకు జిల్లా కలెక్టర్ సన్మానం

ఇటీవల బాపూజీ కళా మందిరంలో జరిగిన రెడ్‌క్రాస్ వార్షిక సమావేశంలో శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీ మల్లారపు నవీన్, ఐఏఎస్ చేతుల మీదుగా శ్రీకాకుళంలోని న్యూ సెంట్రల్ స్కూల్‌కు చెందిన శిష్టకరణం దంపతులు శ్రీదేవి మరియు శ్రీ పోలుమహంతి శ్రీకాంత్‌లను వారి సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తిస్తూ సన్మానించారు.





## మన్యం ధీరుడు-సీతారామరాజు విడుదల ముందు కార్యక్రమం

మన సిష్టకరణం తెలుగు సినిమా దర్శకుడు, నిర్మాత మరియు నటుడు శ్రీ రెగులవలస వీర వెంకట సత్యనారాయణ (RVV మూవీస్) ను విశాఖపట్నంలో 4-7-2024 (అల్లూరి సీతారామరాజు జయంతి) తేదీన జరిగిన మణ్యం ధీరుడు-సీతారామరాజు విడుదల ముందు కార్యక్రమంలో అభినందిద్దాం.



## కాన్ స్టైల్ గ్రూప్ లో మెరిసిన శ్వేత

కాన్ స్టైల్ గ్రూప్ లో జరిగిన వాల్యూస్ ఫస్ట్ వర్క్ షాప్ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన శ్వేతా దశమంతరావుకు అభినందనలు. పార్టిసిపెంట్ గా శ్వేత యొక్క అసాధారణ పనితీరు సమగ్రత, నాణ్యత, చురుకుదనం, అభిరుచి మరియు ప్రజల కేంద్రంగా ఉండటం వంటి కాన్ స్టైల్ విలువల పట్ల ఆమె నిబద్ధతను ప్రదర్శించింది. ఆమె అంకితభావం మరియు ఉత్సాహం నిజంగా ప్రశంసనీయం, మరియు కంపెనీలో ఆమె నిరంతర విజయాన్ని చూడాలని కోరుకుందాం.

ఈమె డి.కె.ఎస్.మహంతి మరియు డి.అనురాధ కుమార్తె మరియు అంజనీ కుమార్ భార్య.





# సంపాదకీయం

## మనశ్శాంతికి మార్గం

అశేష సమస్త శిష్టకరణ బంధుజనం కు " లేఖ" హృదయ పూర్వక నమస్సుమాంజలి.

భారతదేశంలో స్నేహితుల దినోత్సవంను ఆగస్టు మొదటి ఆదివారం నాడు జరుపుకుంటారు. ఈ సంవత్సరం స్నేహితుల దినోత్సవం ఈ రోజే ( ఆగస్టు4) న వచ్చింది . ఇది స్నేహితులందరూ కలిసి తమ స్నేహబంధాన్ని గొప్పగా వేడుక చేసుకునే సందర్భం..

ఆగస్టు నెలలో లేఖ రిలీజ్ కూడా స్నేహితుల దినోత్సవంనాడే...

శిష్టకరణాలలో లీడర్ షిప్ కన్నా ముందు ఫ్రెండ్షిప్ పెరగాలని శిష్టకరణాల సర్వతోముఖాభివృద్ధికి, సంతోషాలకు కారణమవాలని కోరుకుంటోంది లేఖ..

ఈ నెలలో చూస్తే మనము పదవ, 12వ తరగతి శిష్టకరణ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలకు ఎన్నికైన వారి పేర్లు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమం 4 ఆగస్టు వ తారీఖు.. తునిలో వారి కి అందజేయడానికి నిర్ణయించినారు .

ఇది మన కమ్యూనిటీ లో ఒక మంచి శుభ పరిణామం .

' ఐస్క ' వారు ఎంతో వ్యయ ప్రయాసలు కు ఓర్చి జరుపుతున్న కార్యక్రమం..ఇది మన విద్యార్థుల కు ప్రోత్సాహకం. మొత్తం 80 తల్లిదండ్రులు విద్యార్థుల మార్కులు పంపించడం హర్షణీయం.

ఇవి పరిశీలించి 20 విద్యార్థుల ను ఎన్నిక చేశారు. విజేతలకు " లేఖ " అభినందనలు.

ఇటువంటి కార్యక్రమా లకు మన కులం వారు అందరు ఏకత్రాటి పై వచ్చి సహాయసహకారాలు అందచేయేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. అపుడే విద్యార్థుల లో కూడా మన కులం పట్ల అవగాహన , అభిమానం ,ఇష్టం ఏర్పడి కుల అభ్యున్నతి కి దోహదపడుతుంది. ఇకపోతే పురస్కార అర్హత ప్రమాణాలు ముందరే తెలియపర్చాల్సిన అవసరం ఉంది.

అందరూ ఆతృత తో ఎదురుచూస్తున్న కార్పొరేషన్ ఛైర్మన్ మరియు డైరెక్టర్ పదవుల కు ఉత్కంఠకు తెరపడలేదు. ఆశావాహులు ఎక్కువ ఉన్నా సరే , శిష్ట కరణ సాధికార సమితి ముందు వరుస ఉన్నట్టు వినికిడి. ఈ నెలలో వారి రాజకీయ హడావిడి కూడా మనము చూడవచ్చు.

మారుతున్న కాలం తో పాటు జీవన విధానంలోనూ అనేక మార్పులు వచ్చాయి. ఆహారం, ఆహార్యం, నిద్రించే సమయం, శారీరక శ్రమలలో వినూత్నమైన మార్పులేర్పడుతున్నాయి. కాలంతో పోటీ పడుతూ, ఉరుకులు పరుగుల జీవితాన్ని గడుపుతున్నాం. ఇప్పుడు మానసిక ఒత్తిడి లేని మనిషంటూ లేడంటున్నారు మనోతత్వనిపుణులు. ధనం కంటే విలువైనది మనశ్శాంతి. ఎందుకంటే దాన్ని ఎవరూ అమ్మలేరు. ఎవరూ కొనలేరు.*

మనిషి మానసిక జీవనానికి అత్యంత ప్రధానమైనది మనశ్శాంతి. అది మనస్సాక్షికి దిక్సూచి వంటిది. విజయానికి ఇంధనం వంటిది. నమ్మిన విలువలకు కట్టుబడి వున్నప్పుడు, జీవితం సమతుల్యతతో సాగినప్పుడు, నిజమైన మనశ్శాంతికి నిర్వచనం అవగతమవుతుంది.

మనశ్శాంతి మనిషికున్న సహజ లక్షణం. అది అదృష్టం వల్ల వచ్చేది కాదు. దురదృష్టం వల్ల కోల్పోయేది కాదు. అది మానసిక ప్రశాంతతకు మూలకేంద్రం. దాన్ని కాపాడుకోవడం తెలిస్తే ఆ అడ్డుపడే క్లేశాలు వాటంతటవే తొలగిపోతాయి. వాటి స్థానంలో స్థితప్రజ్ఞ చిగురులేస్తుంది.

ఈ వాక్యాల తో ఆగస్టు నెల లో జరిగే ప్రతిభ పురస్కారాలు, వివాహ పరిచయ వేదిక లు విజయవంతం కావాలని ఆశిస్తూ...

"సర్వ శిష్టకరణ జన సుఖినోభవంతు"

*- జన్నుమహంతి వెంకట చంద్రబాబు*

*ప్రధాన సంపాదకులు*

# ముఖాముఖీ

## మన కులవృద్ధులు

పిప్పలభద్ర గ్రామ కరణం గారి అబ్బాయి తహశీల్దార్ అయ్యాడు. 1940లలో విజయనగరం మహారాజా కళాశాలలో ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణత సాధించారు. పిన్న వయసు లోనే ప్రభుత్వోద్యోగం సాధించి, ఉన్నత స్థాయికి చేరుకున్నారు. ఇపుడు, 97 సంవత్సరాల వయస్సులో కూడా యోగాను అభ్యసిస్తూ స్ఫూర్తి వంత మైన జీవితం గడుపు తున్నారు. మాజీ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ అంటే, సంఘం సభ్యులు ఈ వ్యక్తితో కనెక్ట్ అవుతారు. అవును, మేము ఆర్.ఎల్.నారాయణగా ప్రసిద్ధి చెందిన శ్రీ రాయగడ లక్ష్మీ నారాయణ గారి జీవిత విశేషాలను ఈ సంచికలో పంచు కుంటున్నాము.

**మీ గురించి మరియు మీ కుటుంబం గురించి చెప్పండి.**

మా నాన్న గారు గ్రామ కరణం. మా అమ్మగారు గృహిణి. మేము కొన్ని సంవత్సరములు పార్వతీపురం(బెలగాం) అగ్రహారం వీధిలో ఉండేవాళ్ళము. అప్పట్లో ఎక్కువ చుట్టాలు బంధువులు వొచ్చే ఇల్లుగా ఆ వీధిలో ప్రసిద్ధి. అతి పెద్ద ఉమ్మడి కుటుంబం. ఆరుగురు సంతానంలో నేనే పెద్దవాడిని.1948లో విశాఖపట్నం కలెక్టరు ఆఫీసులో తాత్కలిక గుమాస్తాగా ఉద్యోగంలో చేరాను. అదే సంవత్సరంలో, సాలూరుకి చెందిన శ్రీ కొట్టక్కి చిరంజీవి రావు గారి అమ్మాయి"రామలక్ష్మి "తో నా వివాహం జరిగింది. పిదప అప్పటి ఉమ్మడి మద్రాసు రాష్ట్ర సర్వీస్ కమిషన్ పరీక్ష పాసై రెవిన్యూ శాఖలో పర్మనెంట్ గుమాస్తా ఉద్యోగంలో చేరాను. నాకు 1948లో ఒక పాప పుట్టింది. అదే సంవత్సరంలో తండ్రిగారు స్వర్గస్తులు కావటం చేత పిన్న వయసులోనే యావత్ కుటుంబ బాధ్యత స్వీకరించడమైనది . తోబుట్టువుల పురోభివృద్ధి కోసం నా శాయశక్తులా కృషి చేసి సఫలమయ్యాను. నా విధినిర్వహణ 1988 వరకు అనగా 40 సంవత్సరాలపాటు అంకితభావంతో కొనసాగింది.ఉద్యోగనిర్వహణలో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ హెడ్ గుమాస్తా , గిరిజన కార్పొరేషన్ మేనేజర్, డిప్యూటీ తహసీల్దార్ గా ఉద్యోగ ఉన్నతులు సాధించి, 1988లో తహసీల్దార్ గా రిటైర్ అయ్యాను. తర్వాత కూడా రెండు టర్మ్ లు "స్పెషలు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ "గా పార్వతీపురం కోర్టులో చేసే అవకాశం దక్కింది.

**దయచేసి మన సంఘానికి అందించిన మీ సేవలను పంచుకోండి.**

అప్పట్లో ఉద్యోగార్థులైన మన పిల్లలెవరైనా నా దగ్గరకు వస్తే, నా పరిధిలో ఉన్నఉద్యోగాల్లో నియమించే వాడిని. ఎన్నికల సమయంలో మన వాళ్లకు తాలూకాఫీసులో పని అవకాశం కల్పిస్తే, కొందరికి పర్మినెంట్ ఉద్యోగాలు వచ్చాయి. ఆ రోజుల్లో అవకాశాలు అలా ఉండేవి. ఒకరిద్దరు తహశీల్దార్లు కూడా అయ్యారు. పార్వతీపురంలో ఉన్నప్పుడు శిష్టకరణాల సంఘం అధ్యక్షుడిగా పనిచేశాను.

**మన సంఘానికి మీ విలువైన సందేశం.**

రిటైర్ అయిన తర్వాత విజినిగిరిలో రాపాక రామారావు గారి గురువుగారు వద్ద ఆయన ఆశ్రమంలో చేరి పూర్తిస్థాయి యోగా నేర్చుకుని ఈ వయసులో కూడా యోగా చేస్తూ ఉంటాను. అందరికీ యోగా యొక్క ఉపయోగం గురించి చెప్తూ ఉంటాను. నా ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటాను. మన కమ్యూనిటీ కి



నేను ఇచ్చే సందేశం ఒకటే కలిసి ఉంటే కలదు సుఖము. ఒకరికొకరు సహాయం చేసుకుంటూ సామూహికంగా అభివృద్ధి చెందాలి. భావితరాల కోసం అందరూ కలిసికట్టుగా హక్కుల కోసం పోరాడాలి. మనం ఎలాంటి అవినీతికి పాల్పడకుండా ఉంటే మనం ఎవరి దగ్గర భయపడవలసిన అవసరం లేదు. జెన్యూన్ గా ఉంటూ మన పని మనం చేసుకుంటూ పనిలో ఎలాంటి అవకతవకలు లేకుండా చేసిన రోజున ఎవరికి భయపడాల్సిన అవసరం లేదు. నా సర్వీస్ లో నేను అలాగే చేశాను. నేను సర్వీస్ లో ఉండగా ఏ రోజు కూడా రెండు లోపలమధ్యాహ్నం భోజనం చేయలేదు రాత్రి 11 తరువాత ఇంటికి వెళ్లేవాడిని మన ఉద్యోగ ధర్మాన్నిఅంకితభావంతో చేయాలి. మన కుటుంబం కోసం ఉద్యోగం, ఆరోగ్యం కోసం యోగా చేయాలి.

| | | |
|---|---|---|
| **తండ్రి** | : | దివంగత ఆదినారాయణ |
| **తల్లి** | : | దివంగత విజయలక్ష్మి |
| **భార్య** | : | దివంగత కొట్టక్కి రామలక్ష్మి |
| **కుమార్తెలు** | : | 06 |
| **కుమారులు** | : | 03 |
| **సోదరులు** | : | 02 |
| **సోదరీలు** | : | 03 |
| **స్వస్థలం** | : | పిప్పలభద్ర (చినమేరంగి దరి) - పార్వతీపురం |
| **జన్మదినము** | : | 01/08/1928 |

**లేఖపై మీ వ్యాఖ్యలు.**

లేఖ సంపాదక వర్గానికి అభినందనలు. లేఖలో స్థాన కలిపించి మనవారితో నా ఆలోచనలు పంచుకోవడానికి అవకాశం కలిపించిన శ్రీ జె వి చంద్ర బాబు గారికి, ఇతర సంపాదక బృందానికి నా ప్రత్యేక ధన్యవాదాలు. మీరు ఇంతటి బృహత్కార్యాన్ని భుజాన వేసుకోవడం ప్రశంసనీయం. ఈ పత్రిక చిరస్థాయి గా నిలవాలని ఆశిస్తున్నాను.

లేఖ అతనికి మంచి ఆరోగ్యం మరియు మన సంఘంతో సహవాసం చేయడానికి మరియు ఉత్తమమైన శక్తిని అందించాలని ఆకాక్షిస్తుంది.

*--ఇంటర్వ్యూ: రాయగడ రాజేశ్వరి (సోదరి), రాయగడ సాయి వెంకటేష్ (మనుమడు).*

*--సేకరణ: జన్నుమహంతి వెంకట చంద్రబాబు*

*--సంకలనం: మంత్రి నరసింహారావు*

# బహిరంగ వేదిక

## కార్తీకమాసం – శిష్టకరణ వనభోజనాల సందడి మాసం

శిష్టకరణాల వనభోజనాలకి ఈ రాబోయే కార్తీకమాసంలో ఐదు ఆదివారాలొచ్చాయి.

- 3-11-2024
- 10-11-2024
- 17-11-2024
- 24-11-2024
- 1-12-2024

**

నాలుగు నెలల ముందే తెలియజేస్తున్నాను కాబట్టి, బాగా ప్లాన్ చేసుకుని పిక్నిక్ లు చేయండి. ముఖ్యంగా మహిళలకు, పిల్లలకు అత్యంత ప్రాముఖ్యతనిచ్చి శ్రీశ్రీశ్రీ సత్యన్నారాయణ వ్రతం లేదా శ్రీశ్రీశ్రీ త్రినాథస్వాముల వారి వ్రతంగానీ తప్పక ఏర్పాటు చేయండి. సంవత్సరం లోపల పిల్లలకు మరియు ఐదేళ్ళవరకు పిల్లలకు బేబీ షో పెట్టండి. ఆడపిల్లలకు మనవారి అన్ని పండగల గురించి, ఆచారాల గురించి చక్కని క్విజ్ పెట్టండి. ఆ పండగలను గుర్తించే విచిత్ర వేషధారణ పోటీలు పెట్టండి. మహిళలకు పాటలు, కథలు చెప్పడం, నవ్వు తెప్పించే జోకులు చెప్పడం పోటీలు పెట్టండి. హౌసీ ఆట లెలాగూ ఉంటాయి. మ్యూజికల్ ఛైర్స్ ఆట కూడా ఉంటుంది. వీటికి ముందుగానే ఎవరు బాగా నిర్వహిస్తారో వారిని ఎంపికచేయండి. వివాహపరిచయ వేదికలు కూడా ఏర్పాటు చేయండి. గత సంవత్సరం ఎన్నికల సందర్భంగా చాలా శిష్టకరణ సంఘాలవారు పిక్నిక్ లు జరుపుకున్నారు, రాజకీయ నాయకుల ప్రోత్సాహంతో. ఈ సారి ఎన్నికల హడావిడి లేదు కాబట్టి రాజకీయ పార్టీలకతీతంగా చక్కగా ఫేమిలీ గెట్టుగెదర్ లాగా జరపండి. వీలయితే మన శిష్టకరణాలలో వివాహ తంతు ఎలా జరుగుతుందో వివరంగా బొమ్మల పెళ్ళి లాంటివి ఏర్పాటు చేసి, అందరికి మన సంప్రదాయాలు తెలిసేట్టుచేయండి.

*- సదాశివుని లక్ష్మణరావు*

## సైబర్ నేరస్థుల బారిన పడకుండా ఉండాలంటే...

మీరు లింకు క్లిక్ చేయకపోతే.. apk ఫైలు డౌన్లోడ్ చేసుకోకపోతే.. తెలియని నెంబరునుండి వచ్చినఫోన్ ఎత్తకపోతే.. ఎత్తినా వెంటనే కట్ చేసేస్తే చాలు మీ డబ్బులు పోవు. సైబర్ నేరగాడు మిమ్మల్నేమీ చేయలేడు.

సైబర్ నేరగాళ్ళు అంతా మీచేత చేయిస్తారు. మీరే మీ బ్యాంకు డబ్బులు తీసి వాడికి పంపుతారు. ఇది 99శాతం నిజం. గమనించండి. జాగ్రత్తగ ఉండండి.

1) మీకు యస్.యమ్.యస్ లో ఒక మెసేజ్ మీ సెల్ కి వస్తుంది. SBI రివార్డు పాయింట్లు 8299 రూ. మీకు వచ్చాయి. ఈరోజే ఆఖరుతేది. మీరు క్లెయిమ్ చేసుకోండి. ఈ క్రింది లింకుమీద క్లిక్ చేయండి అని ఒక లింకు పంపుతాడు. ఆశపడి మీరు ఆ లింకు క్లిక్ చేస్తారు. 2 సెకండ్లలో 50000 రూ. మీ బ్యాంకుఖాతానుండి మాయమవుతాయి. ఇందులో వాడేమీ చేయలేదు. మీరే లింకు క్లిక్ చేశారు. అంటే మీ బ్యాంకు వారికి 50000 వాడికి చెల్లించమని అథారిటీ వాడిచ్చిన లింకులో ఉంటుంది. గమనించండి. ఆశపడి ఎటువంటి లింకులూ క్లిక్ చేయకండి.

2) మీ వాట్సాప్ కి గానీ, మీ యస్.యమ్.యస్ కు గానీ గవర్నమెంటు సబ్సిడీ.apk లేదా స్కాలర్ షిప్ లేదా గ్యాస్ సబ్సిడీ లేదా ఫ్రీ లాప్టాప్ లేదా యస్.బి.ఐ లేదా సిటిజన్ పోర్టల్ లేదా YONO లేదా ఇంకేదన్నా పేరుపెట్టి apk ఫైలు పంపుతారు మోసగాళ్ళు. అదీ మీ ఫ్రెండు మొబైల్ నుండే ఫ్రెండే పంపాడు అనుకునేవిధంగా పంపుతారు. వాటిని క్లిక్ చేసి యాప్ డౌన్ లోడ్ చేసుకోండి. సబ్సిడీలు పొందండి అంటూ చెబుతారు. అది క్లిక్ చేస్తే మీరే మీ బ్యాంకువారికి ఆదేశాలిచ్చినట్టు. డబ్బులన్నీ మోసగాళ్ళకు పంపమని. కాబట్టి అలాంటి apk ఫైల్సు డౌన్ లోడ్ చేయకండి. ఏదన్నా యాప్ డౌన్ లోడ్ చేయాలంటే గూగుల్ ప్లేస్టోర్ లాంటి వాటినుండి చేసుకోండి. అవి సురక్షితం. అలా కాకుండా apk డౌన్ లోడ్ చేస్తే మోసపోయినట్టే.

3) మీ మొబైల్ కి తెలియని నెంబరునుండి ఫోన్ వస్తుంది. వెంటనే ఎత్తుతారు మేము ఇ.పి.యఫ్ ఆఫీసు ఢిల్లీనుండి మాటాడుతున్నాం, మీ తాలూకు పెన్షన్ రెండు లక్షలు మీరు క్లెయిమ్ చేయలేదు. బ్యాలన్సు ఉండిపోయింది. మీరు మా అకౌంటుకి ఖర్చుల కోసం పదివేలు పంపండి. ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలు పంపండి, అనడుగుతారు. అదికూడా మీరే ఫోన్ లో ఇస్తారు. ఓటిపిగానీ, QRకోడ్ గానీ, లింకుగానీ పంపుతాడు. మీరే స్వయంగా క్లిక్ చేస్తారు మీ డబ్బులు పోతాయి.

4) అలాగే ఫోన్ వస్తే ఎత్తిన వెంటనే మేం పోలీసులం అంటే వెంటనే కట్ చేయండి. లేకపోతే బయపెట్టి డబ్బులు కాజేస్తారు. అలాగే మేం కొరియర్ నుంచి మాటాడుతున్నాం. మీపేరుతో గంజాయి పార్సిల్ బుక్ అయింది. మీరు ఇరుక్కున్నారు. కేసునుండి బయటపడాలంటే 50000 పంపండి అని జడిపిస్తారు. అటువంటి ఫోన్ వచ్చినవెంటనే కట్ చేయండి. ఎత్తి ఫోన్ వినకండి. మీకు భయమేస్తుంది. గమనించండి. ఫోన్ ఎత్తకుండా ఉంటే మీ డబ్బులు పోవు.

5) ఫోన్ లో ఫలానా బ్యాంకు నుండి మాటాడుతున్నామండి, మీ అకౌంటు కె.వై.సి చేయాలి. లేకపోతే మీ ఖాతా రద్దవుతుంది అంటూ, మీ ఆధార్ కార్డు నెంబరు తెలపండి, ఓటిపిచెప్పండి అనంటే నిజంగానే బ్యాంకువారే చేశారనుకుని చెప్పి మోసపోయిన వారున్నారు. ఏ బ్యాంకువారూ అలా ఫోన్ చేయరు. అలాంటి ఫోన్ కనుక మీకు వస్తే ఫోన్ లోనే వివరాలు ఇవ్వకుండా, మీకెపుడు వీలయితే అపుడు బ్యాంకుకి వెళ్ళి మేనేజరుగారితో మాటాడండి. అలాగే కరెంటు బిల్లు కట్టలేదు. మీ కనెక్షన్ కట్ చేస్తాం, వెంటనే బిల్లు ఈ లింకు క్లిక్ చేసి చెల్లించండి అని కూడా అంటారు. అలాంటపుడు మీరు కరెంట్ ఆఫీసుకు వెళ్ళి కట్టండి. ఫోన్ లో కట్టకండి.

6) ఈ మెసేజ్ రాస్తుంటే ఫోన్ వచ్చింది. ఎత్తి విన్నాను. మీరు వ్యాపారస్తులా, మీ ఖాతాదారులు మీకు పేమెంట్ సరిగా ఇవ్వడంలేదా, మీకు మేం సాయంచేస్తాం. 'అధిక్ జాన్ కారీ కేలియే ఏక్ దబాయే', వివరాలకు ఒకటి నొక్కండి అన్నాడు హిందీలో. వెంటనే కాల్ కట్ చేశాను. ఆ నెంబరు ఇది: 8913824562.

7) ఆన్ లైన్ లో పేకాట, గేమ్స్, షేర్ మార్కెటు ఇలాంటి వాటి గురించి ఫోన్ వస్తుంది. ముందు నాలుగైదుసార్లు మీకు వందకి వంద రూపాయలు లాభమిస్తాడు. మీరే గెలిచినట్లు చూసి మీకు వెయ్యి రూపాయలు రోజుకి వచ్చినట్టు నాలుగురోజులు చేసి. మీకు పూర్తిగా నమ్మకం కలిగిస్తాడు. తరవాత మీచేత లక్షల రూపాయలు షేర్లు కొనిపించి నష్టంచేసేస్తాడు. మరి ఫోన్ కట్ చేసేస్తాడు.

8) వర్క్ ఫ్రం హోమ్ అనేవాటిని నమ్మకండి. మొదటలో చిన్నచిన్న పనులుచెప్పి రోజుకి వెయ్యి ఒక నాలుగు రోజులు ఇస్తాడు. నమ్మకం కల్పించి పది వేలు మదుపు పెడితే నలభై వేలు రోజుకి వస్తాయంటాడు. మీ డమ్మీ ఎకౌంటులో వేసినట్టు చూపుతాడు. తరవాత లక్ష కట్టండి పది లక్షలొస్తాయంటాడు. అవి కూడా మీ డమ్మీ అకౌంటులో చూపుతాడు. లేదా మీ బ్యాంకు ఖాతాకి పంపినట్టుచూపుతాడు. కానీ మీకురావు. మీరు తీద్దామంటే ఆ డబ్బులు తియలేరు. గట్టిగా గద్దించి అడిగితే వాడు ఫోన్ కట్ చేసి బ్లాక్ చేసేస్తాడు. మీ డబ్బులు పోయినట్టే.

9) OLX లో మీరు అమ్మకానికి పెట్టిన వస్తువు కొంటామని వచ్చి డబ్బులు ఆన్లైన్ లో పంపుతానని క్యూఆర్ కోడు, లింకు పంపడం చేసి మోసంచేస్తారు. కాబట్టి సాధ్యమైనంతవరకు నగదే తీసుకోండి. బాగా తెలిసిన వారయితేనే ఆన్లైన్ లో తీసుకోండి. అలాగే కొరియర్ వాడు పార్సెల్ మీ పేరుతో తెచ్చి రిటర్ను చేయాలంటే మీరు ఓటిపి చెప్పండి అనడుగుతాడు. మీరు చెప్పకండి చెబితే మోసపోతారు.

10) అయితే మీఫోన్ నెంబరు, మీ బ్యాంకు ఖాతాలో ఎక్కువ డబ్బులున్న సంగతి, మీ వయసు, మీ ఆధార్ నెంబరు, మీరు పెన్షనరు అన్నసంగతి, లేదా రైతు అన్న సంగతి, ఇలాంటి ఎన్నో వివరాలు ఈ మోసగాళ్ళకు డార్కువెబ్ లో డబ్బులిచ్చి డాటా కొనుక్కుంటారు. ప్రపంచంలో అందరికి అందుబాటులో ఉంటుందిది. దీనిపైన నియంత్రణ చేయలేవు ప్రభుత్వాలు. కావున మనమటుకు మనమే ఫోన్ కాల్స్ ఆన్సర్ చేయకుండా, దురాశతో లింకులు క్లిక్ చేయకుండా, ఫ్రీ మొబైల్ రీఛార్జి లింకు క్లిక్ చేయకుండా ఉంటే మీ డబ్బులేమీ పోవు. ఈ విషయం మీ ఇంటిలో మీ సెల్ ఫోన్ వాడుతున్న వారందరికి చెప్పండి.

11) పై కేసులన్నిటిలోనూ మీ ప్రమేయంలేకుండా జరగలేదు. అన్నీ మీ చేతులతో మీరే స్వయంగా చేస్తారు. లింకు క్లిక్ చేయడం, యాప్ డౌన్ లోడ్ చేయడం, ఫోన్ లో ఓటిపి చెప్పడంలాంటివి. డబ్బులు మదుపు పెట్టడం, జూదమాడడం అన్నీ మీరు కావాలనే, డబ్బులు ఎక్కువవస్తాయనే ఆశతోనే చేశారు. అక్కడే మోసపోయారు. కాబట్టి మీరు తెలియని ఫోన్ నుండి ఫోన్ వస్తే ఎత్తకండి. మోసగాడిదని తెలిస్తే ఆ నెంబరు బ్లాక్ చేయండి. లింకులు యాప్ లు క్లిక్ చేయకండి.

12) మోసపోతామేమో అని అనుమానముంటే chakshu పోర్టల్ లో కంప్లైంటుచేయండి.

డబ్బులు మోసపోయినట్టయితే 1930 కి కాల్ చేసి కంప్లైంటు పంపండి.

*-సదాశివుని లక్ష్మణరావు*

# ఆలంబన క్షేత్రం

## డా.కనకరాజు అరికతోట విరాళాలు – July 24



డాక్టర్ ఆరికతోట కనకరాజు, ఉమ దంపతులు ఇంటర్ విద్యార్థి చదువుకు సాయమందించారు. శ్రీకాకుళంలోని ప్రైవేటుగా పనిచేస్తున్న ఉపాధ్యాయుడు ఎం.ఎస్.ఎస్ అలీ కొడుకు, ఆదిత్య జూనియర్ వ కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఆర్థిక సమస్య కారణంగా అతను కనకరాజును సంప్రదించగా, ట్యూషన్ ఫీజు నిమిత్తం రూ. 5 వేలు నగదును ఆయనకు అందించారు. అలీ కుమారుడు తెలివైన విద్యార్థి. ఇంటర్ మొదటి సంవత్సరం ఎం.పీ.సీలో 470కి 423 సాధించాడు. అతను ఇంటర్‌లో డిస్టింక్షన్ పొందాలని, వచ్చే విద్యా సంవత్సరంలో ఈఏపీసెట్‌లో ఇంజనీరింగ్ సీటు పొందాలని ఆకాంక్షించారు.

## శిష్టకరణం లిఫ్టింగ్ హాండ్స్ 12 వ ఈవెంట్ జయప్రదం



శిష్టకరణం లిఫ్టింగ్ హాండ్స్ 12వ ఈవెంట్ విజయనగరం పట్టణంలో, అయ్యన్నపేట జంక్షన్ లో ఉన్న మదర్ తెరిసా కిడ్స్ స్కూల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన బంధువు అయిన శ్రీమతి మానాపురం పద్మకి, గ్రూపులో ఆర్థికంగా సహాయం చేసిన 37 మంది ద్వారా కలెక్ట్ అయిన అమౌంట్ రు. 27,700/- లో, కుట్టు మిషన్ ఖరీదు 8,500/-, షాపు నుండి కార్యక్రమం జరిగే ప్రదేశానికి తీసుకోవచ్చేందుకు ఆటో చార్జీ 200/- రూపాయలు మినహాయిస్తే, మిగతా 19,000/-, రూపాయలు నగదు రూపేణా అడ్మిన్ అయిన శ్రీ త్యాడ ప్రసాద్ మరియు సభ్యులు జోగారావు గారి సమక్షంలో మానాపురం పద్మ గారికి అందించడం జరిగింది.

ఈ సందర్భంగా పద్మ గారు మాట్లాడుతూ, ఎవరైతే ఆమెకు ఆర్థికంగా సహాయం అందించారో ఆ సభ్యులకు మరియు అడ్మిన్ లకు పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సహాయ సహకారాలు ఎప్పుడు ఇలాగే ఉండాలని కోరుకుంటున్నాం.

*- శ్రీమతి సంజుక్తా ప్రసాద్ పట్నాయకుని*

## సేవ చేయటమే సత్యసాయి సమితి ప్రధాన లక్ష్యం

సేవ చేయటమే సత్యసాయి సమితి ప్రధాన లక్ష్యమని రాయ్‌పూర్ అమిటీ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీ శివ్వం అరుణ్‌కుమార్ పట్నాయక్ అన్నారు. గాజువాక గొంతినవానిపాలెం భజన మండలి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. సేవ చేయుటలో ఉన్న





ఆనందం మరెక్కడ లభించదని, సేవ చేయుటం వలన ఇబ్బందుల్లో ఉన్నవారు ఆనందంగా ఉంటారన్నారు. మానవుడు స్వార్థం విడనాడి సేవా కార్యక్ మాలు చేయాలని పిలుపునిచ్చారు.

గొంతినవానిపాలెం మండలి ఆధ్వర్యంలో ప్రతి నెల రెండో ఆదివారం మెంటల్ హాస్పటల్ సర్వీసుగా 800 మందికి, ప్రతి సోమవారం కోరమండల్ దరి గల జీ.వీ.ఎం.సీ ఆస్పత్రి వద్ద 60 మందికి ఆహారం అందించటం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో భజనమండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో బి.పి, షుగర్ పరీక్షలు



అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాకర్స్ క్లబ్ ఉద్యమ కారులు, పాస్ట్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు కీర్తిశేషులు జె.ఎల్. తోషినివాలా 94వ జయంతి వేడుకలను స్థానిక 42వ డివిజన్, అయ్యన్నపేట ఎస్సి కాలనీలో నిర్వహించారు.

కార్యక్రమంలో భాగంగా ముందుగా సభ్యులంతా తోషినివాలా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం క్వీన్స్ ఎన్. ఆర్. ఐ. హాస్పిటల్ వారి సౌజన్యంతో బిపి మరియు షుగర్ పరీక్షలను నిర్వహించారు.

ఈ సందర్భంగా వాకర్స్ డిస్ట్రిక్ట్ 102 డిప్యూటీ గవర్నర్, అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు) మాట్లాడుతూ తోషినివాలా క్రమశిక్షణకు మారుపేరని, ఉత్తరాంధ్రలో వాకర్స్ క్లబ్బులు అభివృద్ధి చెందడానికి, క్లబ్బులు పెరగడానికి కృషిచేసిన మహనీయుడు తోషినివాలా అని, ఆయన్ను ప్రతీ ఒక్కరూ ఆదర్శముగా తీసుకోవాలన్నారు.

## 150 మంది విద్యార్థులకు మదర్ తెరిసా సేవా సంఘం స్టేషనరీ, తినుబండారాల వితరణ







విజయనగరం పట్టణంలో అయ్యన్నపేట జంక్షన్ లో ఉన్న మదర్ తెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు, త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా అనంతగిరి మండలంలో ఉన్న పల్లంవలస, మండపర్తి, బూడి, బంగారమ్మపేట లో ఉన్న గవర్నమెంట్ ఎలిమెంటరీ స్కూల్లో ఉన్న సుమారు 150 మంది విద్యార్థులకు మదర్ తెరిసా సేవా సంఘం తరపు నుంచి ప్రతి సంవత్సరం లాగే నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు, స్కేల్లు, చాక్లెట్లు, బిస్కెట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు కూరాడ రమణాజీ, చైతన్య, బగ్గాం జోగారావు మరియు వివిధ స్కూల్లో ఉన్న ప్రధానోపాధ్యాయులు శాంతి, చిన్నమ్మి, పద్మావతి, భవాని తదితరులు పాల్గొన్నారు.

## శిష్టకరణ విద్యార్థులు కు బెహరా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఆహ్వానం

2024-25 సంవత్సరానికి గాను నూతనంగా ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థులకు కొత్త విద్యా సంవత్సరానికి స్వాగతం పలుకుతూ అడ్మిషన్స్ ఓపెన్ చేశారు బెహరా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ వారు. కాలేజీ కోడ్ BCET.




ఈ కాలేజీ వ్యవస్థాపకులు ప్రముఖ వ్యాపారవేత్త, రాజకీయ నాయకులు, నగరంలో ప్రఖ్యాతి గాంచిన కుమారి కళ్యాణ మండపం అధినేత, శిష్టకరణ ప్రముఖులు శ్రీ బెహరా భాస్కర్ రావు. ఈ కాలేజీ ద్వారా 99.9..% క్యాంపస్ ప్లేసెమెంట్స్, అత్యంత ఆధునీకరమైన కోర్స్ లతో కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, మెకానికల్, ఎలక్ట్రికల్ వంటి ఇంజనీరింగ్ కోర్స్ లలో BCET కాలేజీలో జాయిన్ అవుటకు సిద్ధపడండి.

గమనిక: శిష్టకరణ విద్యార్థులకు అవసరం మేర రాయితీల సౌలభ్యం కొరకు, పి.ఆర్.ఓ కుప్పిలి గణేష్ గారికి సంప్రదించండి. ఫోన్ నంబర్ 7396711199.

*- డా. డూరిటీ శ్రీధర్ పట్నాయక్*
*ప్రిన్సిపాల్, బెహరా కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, విశాఖప ట్నం.*

# ఆలంబన క్షేత్రం

## గిరిప్రదక్షణ లో ప్రసాదరావు అల్పాహార వితరణ



ఆషాడ గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి కొండ చుట్టూ సింహాచలం నుండి 32 కీ.మీ గిరిప్రదక్షణ చేస్తున్న భక్తులకు బాదం మిల్క్, చక్ర పొంగలి, వాటర్ బాటిల్స్, విశాఖ నార్త్ ఎం.ఎల్.ఏ విష్ణు కుమార్ రాజు గారి కుమార్తె శ్యామల దీపిక గారు, ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జి.ఎస్.ఎన్.రాజు గారు, బిజెపి విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్, బిజెపి విశాఖ జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి పోట్నూరు వెంకటకృష్ణారావు, బిజేపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు వారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.

**Free Medicines**

**by courier for 100 days**

**SOLEN**

**PHARMACEUTICALS**

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- Medicines are WHO-GMP Certified.
- Take your Doctor's approval.
- For Sistakaranam Families.
- Your details will be kept confidential.

**CONTACT: 8074800939**

## గిరిప్రదక్షిణ భక్తులకు ప్రసాదాలు, మందుల పంపిణీ





సింహాచలం పుణ్యక్షేత్రాన గురుపౌర్ణమి పురస్కరించుకొని గిరిప్రదక్షిణ సందర్భంగా భక్తులకు శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ సంస్థ అధ్యక్షురాలు డా. కుప్పిలి కీర్తి పట్నాయక్ ఆధ్వర్యంలో ఉచితంగా ప్రసాదాల పంపిణీ జరిగింది. బూంది, బిస్కెట్లు, చాక్లెట్స్ తో పాటు, డోలో 650 టేబ్లెట్స్, పెయిన్ కిల్లర్ తదితర మాత్రలు మందులను, స్ప్రే టిన్స్ ను ఉచితంగా బహూకరించారు. పులిహోరా తదితర ఆహార పదార్థాలను అందజేసారు. 33 కిలోమీటర్లు నడిచిన పాదచారులకు ఈ ఉచిత పంపిణీ గావించినట్లు కీర్తి పట్నాయక్ తెలిపారు. పెద్ద ఎత్తున నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంచరపాలేం సర్కిల్ ఇన్స్పెక్టర్ సాగర్, గౌరవ అతిథిగా అనంతపురము సర్కిల్ ఇన్స్పెక్టర్ సికిందర్ లు విచ్చేసిరి. సాగర్ మాట్లాడుతూ కీర్తి పట్నాయక్ ఆధ్వర్యంలో వారి సంస్థ చేస్తున్న సేవాకార్యక్రమాలు ఆపద్బాంధవుల్లా ఆదుకొనే సేవలని, కష్టజీవుల పట్ల కరుణ కలిగినవని, సామాజిక బాధ్యత చాటే విలువైనవని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సేవా పథకాలకు తోడ్పాడునందించే ఆదర్శప్రాయమైనవని అన్నారు.



# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్

## రాజకీయ రంగంలో శిష్టకరణాలు



1) శాసనమండలి నాయకులు మాజీ ఆర్థిక మంత్రి వర్యులు శ్రీ యనమల రామకృష్ణుడు గార్ని మర్యాద పూర్వకంగా కలసిన రాష్ట్ర శిష్టి కరణ సాధికార కమిటీ కన్వీనర్ అక్కుమహంతి రాజా, తిరుపతి మహంతి శ్రీనివాస్, మరియు కమిటీ సభ్యులు.



2) శ్రీ కింజరపు రామ్మోహన్ నాయుడు కి విజయనగరం జిల్లా శిష్టకరణ సంఘ అధ్యక్షులు శ్రీ ఎం.పీ గౌరీశ్వరరావు మరియు పట్టణ అధ్యక్షులు శ్రీ కంటి మహంతి మురహరి సంజీవరావు మరియు కార్యవర్గం మర్యాదపూర్వముగా కలిసి చిరు సత్కారం చేసి, ఓ.బి.సి నిమిత్తమై మాట్లాడి ఓ.బి.సిలో తప్పనిసరిగా మా శిష్టకరణ కులం ను కలుపుటకు ప్రయత్నించమని కోరగా శ్రీ మంత్రి గారు తప్పనిసరిగా మీ శిష్టకరణ కులమును ఓబీసీ లో చేర్పుటకు కృషి చేస్తానని మాట ఇచ్చినారు. మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో సర్వ శ్రీ త్యాడ ప్రసాద్, కుదుమ పరమేశ్వరరావు, ఏ.టి వరప్రసాద్ ఎం.పీ తిరుపతిరావు గారు బుదరాయవలస మధుసూదన రావు, లోచర్ల శ్రీనివాసరావు గార్లు ఉన్నారు.



3) 10 వ వార్డు సుందర్ నగర్ లో రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం లో ఇచ్చిన మాటకి కట్టుబడి 4 వేల పెన్షన్ మరియు 3 నెలలు 1000 రూపాయలు చొప్పున 3 నెలలు కలిపి మొత్తం 7 వేలు చొప్పున పెన్షన్ పంపిణీ పథకం లో పాల్గొనడం అయింది. అందుకున్న పెన్షన్ దారుల కళ్ళలో ఆనందం వర్ణించడానికి మాటలు చాలవు.--- కె వి రమణ బిజెపి కిసాన్ మోర్చా స్టేట్ బ్యాంకింగ్ సెల్ కన్వీనర్.



4) రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం లో ఇచ్చిన మాటకి కట్టుబడి 4 వేల పెన్షన్ మరియు 3 నెలలు 1000 రూపాయలు చొప్పున 3 నెలలు కలిపి మొత్తం 7 వేలు చొప్పున పెన్షన్ పంపిణీ పథకం లో శ్రీ పట్నాయకుని ప్రసాద్ పట్నాయక్, వెల్లంకి, ఆనందపురం.



5) విజయవాడ లో ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ శాఖ, చేనత జౌలు శాఖ మంత్రివర్యులు,శ్రీమతి ఎస్ సవిత గారిని మర్యాదపూర్వకంగా కలిసి నేడు సచివాలయం లో బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్న టీడీపీ బీసీ సాధికార సమితి రాష్ట్ర శిష్టకరణ కన్వీనర్ అక్క మహంతి రాజా.



6) ప్రజా ప్రతినిధుల అభినందన సభ లో శిష్టకరణ రాజకీయ మహిళా నాయకురాలు... కూరాడా పావని



7) అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మరియు చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు శ్రీమతి ఎస్. సవితగారిని రాష్ట్ర శిష్ట కరణ సాధికార సమితి కన్వీనర్ శ్రీ.అక్కుమహంతి రాజా మర్యాదపూర్వకంగా కలిశారు.



8) 17-7-2024 నాడు గౌరవ విశాఖపట్నం నార్త్ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ విష్ణుకుమార్ రాజు గారిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం అధ్యక్షులు పోలుమహంతి ఉమామహేశ్వరరావు గారు, శ్రీమతి కూరాడపావనిగారు మరియు శ్రీ పోలుమహంతి మనోజ్



9) రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు, ముఖ్యనేత గౌ శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి ని కలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సాధికార సమితి కన్వీనర్ శ్రీ అక్కుమహంతిరాజా, శిష్టకరణ ప్రతినిధులు. పార్లమెంట్సభ్యులని గౌరవిస్తూ, ఎన్నో ఏళ్లనుండి పెండింగ్ లో ఉండే సమస్య మా సామాజిక వర్గానికి ఇతర కేంద్ర వెనుక బడిన తరగతుల జాబితాలో చేర్చుట (ఓబీసీ ) గూర్చి, దీనిపై మీరు స్పందిస్తూ, తగుచర్యలు తీసుకుంటారని వినతి పత్రం సారాంశం. దీనిపై మేడం సానుకూల వైఖరి తో ప్రయత్నం చేద్దాం అంటూ హామీ ఇచ్చారని ఒక ప్రకటన లో శ్రీ రాజా తెలియజేసారు. రాజాగారి తో పాటు, శేఖరమంత్రి శ్రీనివాస్ గారు, పొట్నూరు కృష్ణా రావు గారు, శ్రీమతి డబ్బీరు విజయగారు, రఘుపాత్రుని సాయిబాబా గారు, ఊరిటీ ప్రసాద రావు గారు, రౌతుల వీరభద్రరావు గారు, ప్రకాష్ గారు, పి. సత్యనారాయణ గారు, వీణం సూరి బాబు గారు, డి శ్రీనివాస్ గారు, ఆర్. ఎస్ భాస్కరరావు గారు, వీణం సుబ్బారావు గారు తదితరులు వున్నారు.



110 తేదీ 9 జూలై 20 24న విజయనగరం పార్లమెంట్ సభ్యులు శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు గారిని విశాఖ విమానాశ్రయంలో అభినందించిన విశాఖ 32 వ వార్డు కార్పొరేటర్ & జనసేన నాయకులు శ్రీ కందుల నాగరాజు గ బిజెపి విశాఖ జిల్లా కార్యదర్శి మంత్రి శాలివాహన్

*(తదుపరి పేజీలో ఇంకొన్ని వార్తలు)*



# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్

## రాజకీయ రంగంలో శిష్టకరణాలు



12) ఆమదాలవలస నియోజకవర్గ ఎం ఎల్. ఏ శ్రీ కూన రవి గారిని క్యాంపు ఆఫీస్ లో మర్యాద పూర్వకంగా కలసిన ఆమదాలవలస శిష్ట కరణ సంఘ ప్రతినిధులు



13) ఆకస్మికంగా ఆత్మీయ కలయిక. తెలుగు దేశం శిష్ట కరణం సాధికారిక రాష్ట్ర కమిటీ కన్వీనర్ శ్రీ అక్కుమహంతి రాజా మరియు రాష్ట్ర జిల్లా అసెంబ్లీ కమిటీ మెంబర్ లు గాజువాక తెలుగు దేశం సమన్వయ కర్త శ్రీ ప్రసాదుల శ్రీనువాసరావు గారు తదితరులు పాల్గొన్నారు



14) విశాఖపట్నం. సీతంపేటలో తేది 10.07 న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక నియోజకవర్గం, శాసన సభ్యులు గౌ శ్రీ పల్లా శ్రీనివాస రావు గారు, విశాఖపట్నంకి చెందిన ప్రముఖ సంఘ సేవకులు, xశ్రీ దవ్వీరు గోపీకృష్ణ గారి స్వగృహంలో సుమారు గంట 30 నిముషాలు తన వ్యక్తిగత సమాచారాలు వ్యాపార విశేషాలు, శిష్టకరణ సమాజ సమస్యలు పై సుదీర్ఘంగా మాట్లాడి, ప్రభుత్వం దృషికిమా సామాజి క వర్గ సమస్యలు తీసుకు వెళ్ళాళి అని కోరినట్టు గోపీ కృష్ణగారు తెలియజేసారు.



15) పెడన శిష్టకరణం సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులు శ్రీనివాస్ వీణం వారి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ శిష్టకరణం సాధికార సమితి కన్వీనర్ శ్రీ అక్కుమహాంతి రాజా గారు సారథ్యంలో పెడన శిష్టకరణం నూతన కార్యవర్గం... ప్రధానంగా శిష్టకరణం వంశస్థులు పెడన గ్రామ క్షేత్ర పాలకులు శ్రీ శ్రీ శ్రీ పోతురాజు స్వామీ వారి వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించి, తదనంతరం పెడన నియోజకవర్గ శాసన సభ్యులు గౌ శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ అన్న గారిని మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపి మిఠాయిలు పంచుకుని దుశ్శాలువ తో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు డా.బండారులంక వెంకటేష్ యండి,ఏలూరి లక్ష్మణరావు ,ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు, కోశాధికారి వీణం ప్రసాదరావు, సహ కార్యాధర్శి ఏలూరి బాలాజీ, ఇతరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు



17) జన్మదినం సందర్భముగా శ్రీ జి.వీ.ఎల్ నరసింహ రావు గారి ఇంటిలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శ్రీమతి కుర్రాడి పావని, శ్రీ బగ్గం సునుధాక్

16) 2024 జులై 19న మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సాధికార సమితి కన్వీనర్ అక్కుమహంతి రాజా కలిశారు. రాజా మద్దతుకు కృతజ్ఞతలు తెలపగా, ఎమ్మెల్యే స్పందించి శిష్టకరణం సామాజిక వర్గం నిబద్ధతను, కృషిని అభినందించారు. పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం శిష్టకరణ సమాజానికి అవసరమైన సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. తన విజయానికి సహకరించిన నాయకులు, మద్దతుదారులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.





18) గౌరవ శాసనసభ్యులు శ్రీ పల్లా శ్రీనివాసరావు యాదవ్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి తెలుగు దేశం పార్టీరాష్ట్ర అధ్యక్షులుగా నియమితులయినందుకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసిన దుర్గా ఆలయకమిటీ సభ్యులు. ఈ కమిటీలో ఉన్న ఏకైక శిష్టకరణ సభ్యులు మన శ్రీ కరకవలస గౌరీప్రసాదరావు గారు.



19) సాలూరు శిష్టకరణాల సంఘం వారందరం సాలూరు నియోజకవర్గ M L A గారు గిరిజన సంక్షేమశాఖ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి గారికి మర్యాద పూర్వకంగా కలియడమైనది



20) గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నా యుడు గారిని వారి ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్నందించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసిన మన శిష్టకరణం ప్రముఖులు, డిస్ట్రిక్ట రెవెన్యూ అధికారి శ్రీ బలివాడ దయానిధి.



21) 21-7-2024 నాడు నరసన్నపేట జూనియర్ కళాశాల ఆవరణలో గురుపూర్ణిమ పండగవేడుకల సందర్భంగా విచ్చేసిన గౌరవ కేంద్రమంత్రి శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు గారు మరియు గౌరవ ఎం.ఎల్.ఏ శ్రీ బగ్గు రమణమూర్తి గార్లని మర్యాదపూర్వకంగా కలిసిన మన శిష్టకరణం ప్రముఖులు శ్రీ సదాశివుని రాంబాబు గారు (ఫోటోలో కుడివేపు చివర ఉన్నవ్యక్తి).

# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్



## సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ వివాహ పరిచయ వేదిక

సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ వారి ప్రతిష్ఠాత్మకమైన అఖిలభారత స్థాయి ఉచిత శిష్టకరణ వివాహ పరిచయ వేదిక విశాఖపట్నంలో

ఆదివారం అనగా తే. 25-08-2024 దీ

ఉ. గం. 10.00 ల నుండి సా. గం. 4.00 ల వరకు

ఇసుకతోట పెట్రోల్ బంక్ నుండి శివాజీ పార్క్ కి వెళ్ళే రోడ్డులో

ఆంధ్రయూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కాలేజీ ఎదురుగా గల నవేరా ఫంక్షన్ హాలులో.◌ర్వహిస్తున్నారు.

వేదికలో శ్రీ అల్లెన రమేష్ కుమార్ గారు మరియు శ్రీమతి లీనా దంపతుల సహకారంతో మధ్యాహ్న భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగినది

తల్లిదండ్రులు తమ పిల్లల పూర్తి వివరాలు ఈ క్రింది ఫార్మేట్ లో 15-08-2024 లోగా ఈమెయిల్ ఐడి seethammadharasistakaranam@gmail.com కు పంపించ వలసినదిగా విజ్ఞప్తి. ఈమెయిల్ లేనివారు వివరాలను ఆ ఫార్మాట్ లో వాట్సాప్ నెంబరుకి 7989597809 పంపించవచ్చును. 15-08-2024 తర్వాత వచ్చిన వివరాలు పుస్తక ప్రమురణకు అందకపోవచ్చు.

తల్లిదండ్రులు వివరాలతో పాటు తప్పనిసరిగా తమ ఫోన్ నెంబరును మాత్రమే ఇవ్వాలి.

FORMAT

SEETHAMMADHRARA SISTAKARANAM VIVAAHA PARICHAYA VEDIKA

Name:

Male / Female:

Surname:

Gothram:

Date of birth:

Time of birth:

Place of birth:

Star/padam:

Height:

Education:

Job:

Salary:

Place of job:

Father Name:

Job:

Place:

Mother's parents surname:

Contact person:

ఈ మెసేజ్ మన బంధువులు అందరికీ ఎంతో అవసరమైనది కాబట్టి దయచేసి ప్రతి బంధువు తమతమ కుటుంబ గ్రూపులలో పెట్టి మరింతమందికి తెలియజేయప్రార్ధన.

మరిన్ని వివరాలకు సంప్రదించండి:

ప్రభాకర్ దాస్, 90593 88899

రామశంకర రావు, 94904 80809

రమేష్, 92484 92329

శ్రీనివాసరావు, 94404 32817

వీలయినంత తొందరగా 15-08-2024 తేదీ లోగా మీ అబ్బాయి/అమ్మాయిల వివరాలు ఈమెయిల్ కు పంపండి. ఆ రోజు వివరాలతో కూడిన పుస్తకం ఆవిష్కరించి తల్లిదండ్రులకు అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో బంధువులు హాజరయే అవకాశముంది. మీరంతా కూడా హాజరయి జయప్రదం చేయవలసినదిగా కోరుచున్నాము.

## పెడన సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

పెడన పట్టణ శిష్టకరణం సంక్షేమ సంఘంలోని సభ్యులందరికీ ముందురోజున కార్యవర్గ ఎన్నిక సమాచారం తెలిపి, శివాలయం వీధి రెండవ వార్డు యందు ది: 14/07/24 ఆదివారం సాయంత్రం 4 గం.లకు, ముఖ్య అతిథి అక్కుమహంతి రాజా సమక్షంలో, వీణం శ్రీనివాసరావు దర్శకత్వంలో, ఆ రోజున హాజరైన బంధువులందరూ ఏకపక్షంగా కింద తెలిపిన విధంగా, యథావిధిగా సంఘం రెండు సం.రాలు కాలం వరకు మాత్రమే కార్యవర్గ ఎన్నిక జరపడం జరిగింది.

అధ్యక్షుడు :-

శ్రీ వీణం శ్రీనివాస్ ఎంబిఏ

గౌరవ అధ్యక్షులు :-

1 శ్రీ అక్కుమహంతి రాజా

2. శ్రీ వీణం శ్రీనివాసరావు

3. శ్రీ. వీణం వెంకటస్వామి (తాత)

4. శ్రీ. వీణం పైడయ్య(హోటల్)

5. శ్రీ .బండారులంక మస్తాన్ రావు

ఉపాధ్యక్షులు :-

1. శ్రీ ఏలూరి లక్ష్మణ్ రావు (సాంబయ్య)

2.శ్రీ వీణం.వెంకటేశ్వరరావు (వెంకన్న)

3 శ్రీ డా.బండారులంక. వెంకటేష్ ఎండి

4.శ్రీ వీణం వేంకటేశ్వరరావు (ఆర్టీఏ)

ప్రధాన కార్యదర్శి : -

శ్రీ ఏలూరి శ్రీనివాసరావు BSNL

సహాయ కార్యదర్శి :-

1 శ్రీ వీణం.రాము

2 శ్రీ వీణం అయ్యప్ప(ల్యాబ్)

3 శ్రీ యేలూరి బుజ్జి(RTC

4 శ్రీ ఏలూరి బాలబాలాజీ

కోశాధికారి :-

శ్రీ . వీణం ఆంజనేయ వరప్రసాదరావు(ప్రసాద్)

సలహాదారులు :

శ్రీ. వీణం నూకరాజు

శ్రీ. వీణం వెంకటేశ్వరరావు (నెంబరు గారు)

శ్రీ వీణం నరసింహారావు (ఆటో)

శ్రీ వీణం ముసలయ్య(నాంపల్లి)

కార్యవర్గ సభ్యులు :-

శ్రీ వీణం బుజ్జి

శ్రీ వీణం నాగేశ్వరరావు (స్టూడియో)

శ్రీ వీణం వెంకన్న బాబు

శ్రీ బండారులంక ఉదయ్ కుమార్ (అయ్యప్ప

శ్రీ వీణం నాగేశ్వరరావు (ఆటో)

శ్రీ . వీణం నాగేశ్వరరావు (దర్జీ)

శ్రీ పట్టిసపు పవన్ కళ్యాణ్

శ్రీ బండారులంక నాంచారయ్య (బుజ్జి)

శ్రీ. వీణం పైడయ్య (దర్జీ)

శ్రీ. వీణం నాగయ్య

అందలి తీర్మానం మేరకు తక్షణమే చర్యలు కొరకు రిజిస్ట్రార్ కార్యాలయంలో నమోదు చేసి బ్యాంక్ ఖాతా సంఘం పేరున ఏర్పాటు చెయ్యాలని, మరియు పాత కార్యవర్గం వారి ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు శిలాఫలకం రూపంలో నిర్మాణం చేసి మనకు అనుకూలమైన చోట నిర్మించాలని బంధువులు సూచించడం జరిగింది.

పైన కార్యక్రమాలు యథావిధిగా జరుగు బాధ్యత నూతన కార్యవర్గం తీసుకుంటుందని హామీ ఇవ్వడం జరిగింది.

కావున సంఘంలో ఉన్న పలు రకాల సమస్యలు మరియు ఇతర అభివృద్ధి విషయాలు ఏమున్న కార్యవర్గం దృష్టికి తీసుకురావాలని మనవి చేస్తున్నాము.

*ఇట్లు*

*అధ్యక్షులు & కార్యవర్గం*

*పెడన శిష్టకరణం సంక్షేమ సంఘం*

*D-no:7/91-2, శివాలయం వీధి రెండవ వార్డు పెడన కృష్ణా జిల్లా ఆంధ్రప్రదేశ్ 521366*

*సెల్: 9032272388*

# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్



## దిగ్విజయముగా విశాఖ అఖిల భారత శిష్టకరణ వివాహ పరిచయవేదిక.



అఖిల భారత శిష్టకరణ వివాహ పరిచయ వేదిక కార్యక్రమం ద్వారా VSSS KCP సంఘం నిర్వహించే ఈ పరిచయ వేదిక ఘన విజయం సాధించింది. శ్రీ బలివాడ హరిబాబు నాయకత్వము లో తేది 14.07. న అంగరంగ వైభవముగా జరిగింది.

స్థానిక శిష్టకరణ ప్రతినిధులతో బాటు, ఒడిస్సా, తెలంగాణ, రాజమండ్రి, చిత్తూరు, తిరుపతి, విజయవాడ, విజయనగరం, కొమరాడ, గంట్యాడ, శ్రీకాకుళం ప్రాంతాలతో పాటు, విశాఖ పట్నం నలుమూలలనుండి హాజరయ్యారు.

తొలుత సంఘం ట్రెజరర్శ్రీ పక్కి సురేష్ ప్రార్ధనాగీతం, మధ్యాహ్నం 2.15 నిముషాలకు ప్రారంభమై, బంధువులు తాకిడి రిజిస్ట్రేషన్స్ మొదలై పరిచయాలు జరుగుచున్నాయి. సరిగ్గా 3.30. నిముషాలకు ముఖ్య ప్రతినిధిగా హాజరైన శ్రీ పట్నాయకుని నారాయణ వివాహాలు, జతకాలు వాటి ప్రభావాలుపై సుధీర్ఘ ప్రసంగం, ఎంతోమందికి అలోచనలు రికేత్తించాయి. వారితో బాటు మరో అతిధి శ్రీ ఫణిభూషన్ రావు కూడా హాజరయ్యారు. వీరిరువురుకి శిష్టకరణ ప్రముఖలతో ఘన సత్కారం చేశారు. అనంతరం శిష్టకరణ ప్రముఖులు, GST కమీషనర్ శ్రీ అల్లెన రమేష్ కుమార్, నిరంజన్ మెడిటేషన్ వ్యవస్తాపకులు శ్రీ డబ్బీరు గోపీకృష్ణ తమ అమూల్యా మైన మాటలతో బంధువులకు వివాహాలుపై ప్రోత్సాహం అందించారు. వారికీ శిష్టకరణ ప్రముఖులతో ఘనంగా సత్కారం జరిగింది.

బంధువర్గ ప్రముఖులు సమక్షంలో వివాహ పరిచయ వేదిక పుస్తక ఆవిష్కరణ నిర్వహించి, ఆర్ట్ అఫ్ లివింగ్ పై మెడిటేషన్ కార్యక్రమం శ్రీమతి వాణి, శారదా అత్యంత ఆధ్యాత్మిక వాతావరణంలో అందరిచే చేయించారు. ఇంతటి సభ ఆద్యంతం అధికార ప్రతినిధులుగా హాజరైన శిష్టకరణ ప్రముఖులు శ్రీ డబ్బీరు వెంకటరావు, శ్రీమతి కూరాడ పావని, విశాఖపట్నం జిల్లా శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ గొడబ గౌరి ప్రభాకర్ దాస్, సీనియర్ నాయకుల శ్రీ రఘుపాత్రుని సాయిబాబా, ప్రముఖ రచయిత శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్, సదాశివుని లక్ష్మణరావు, సాలూరి మోహన్ రావు, తదితరుల సమక్షంలో జరిగింది.

వివిధ ప్రాంతాల నాయకులు, సీతమ్మ దార నుండి సదాశివుని శ్రీనివాస్, గాజువాక నుండి పొట్నూరు ఫణీంద్ర, శివ్వాం రమేష్, కుప్పిలి శ్రీనివాస్, బగ్గాం జోగారావు, డా కుప్పిలి సురేష్ , రైల్వే నాయకులు డబ్బీరు తార కేశ్వరరావు తదితరులు హాజరవ్వగా, శ్రీ హరిబాబు వెన్నంటే ఉండి ఈ కార్యక్రమానికి దిశ నిర్ధారణ చేస్తూ నడిపించిన శ్రీ VTB పట్నాయక్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేసారు. ఇక కంచరపాలెం కార్యవర్గం, ప్రతినిధులు అండదండలు అందించి ఈ కార్యక్రమాన్ని ముందుకు నడిపించారు. శ్రీమతి కూరాడ పావని, శ్రీమతి పట్టపు సంధ్యా తో పాటు యాంకరింగ్ కి జిల్లా సంఘం మహిళ నాయకులు శ్రీమతి డబ్బీరు గాయత్రి ప్రోత్సాహం, శ్రీమతి రమా శ్రీధర్, శర్వాని, కీలక పాత్ర పోషించే సర్వ శ్రీ ఉదయ్ భాస్కర్, Ch గిరీష్, శ్రీరామ్ మూర్తి, ప్రవీణ్ కుమార్ గారు, జి వి శ్రీనివాసరావు , UCH పట్నాయక్, పక్కి సురేష్, కూరాడ రామకృష్ణ రావు, G ప్రసాద్, శేఖరమంత్రి మోహనరావు, పొట్నూరు శివాజీ పట్నాయక్, G సత్యారావు, కుప్పిలి శర్మ, తదితర కార్యవర్గ సభ్యులతో ఈ కార్యక్రమం జయకేతనం ఎగురవేసింది.

ఎంతోమంది బంధువులు శిష్టకరణ ప్రముఖులు హరైన ఈ వేదికకు వచ్చిన ప్రతీ ఒక్కరికీ వివాహానికి ఉపయోగపడే వివరాలతో కూడిన పుస్తకాలు అందించారు.

## లక్ష్మిగణపతి శిష్టకరణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

14-07-2024 నాడు సాయంత్రం 6 గంటలకు పెడన 16 వార్డ్ లోని రౌతుల వారివీధిలో లక్ష్మి గణపతి స్వామి వారి గుడి వద్ద శ్రీశ్రీశ్రీ లక్ష్మిగణపతి శిష్టకరణ కుల సేవ సంఘం సమావేశం జరిగింది.

మహాత్మాగాంధీ గారితో పాటు ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్న శిష్టకరణం కుల కురువృద్ధులు రౌతుల వెంకటేశ్వరరావు, రౌతుల వీరాస్వామి గార్ల అధ్యక్షతన వారి సమక్షంలో నూతనకార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.

అధ్యక్షుడిగా ఎన్నికైన రౌతుల అన్నవరం మాట్లాడుతూ పెడన పట్టణంలో ఉన్న శిష్టకరణల అభివృద్ధికి నిరంతరం పాటుపడతానని, వారి కష్టాల్లో అండగా ఉంటానని అన్నారు.

నూతనంగా ఎన్నికైన కార్యవర్గ వివరాలు:

రౌతుల అన్నవరం – అధ్యక్షులు
రౌతుల ప్రసాద్ – ఉపాధ్యక్షులు
రౌతుల మాణిక్యాలరావు – కార్యదర్శి
వీణం వెంకటేశ్వరరావు - జాయింట్ సెక్రటరీ
రౌతుల దేశయ్య – కోశాధికారి
రౌతుల చిన్న – గౌరవ సభ్యులు

వీరికి అభినందనలు తెలియజేద్దాం.





GOVERNMENT OF ANDHRA PRADESH AP03 22888121
REGISTRATION AND STAMPS DEPARTMENT
THE REGISTRAR OF SOCIETIES
MACHILIPATNAM

Certificate of Registration

REGISTRAR OF SOCIETIES
MACHILIPATNAM

## కీ.శే . సన్యాసయ్య 125 వ జయంతి ఉత్సవాలు






స్వాతంత్ర సమరయోధులు (ఫ్రీడమ్ ఫైటర్) కీ.శే. శ్రీ కంఠిమహంతి సన్యాసయ్య వారి 125వ జయంతి మహోత్సవాలు వైజాగ్ లో విశాఖపట్నంలో 15/7/24న జరిగాయి. వారి కుమారుడు శ్రీ కంఠిమహంతి రామచంద్ర రావు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సభలో శిష్టకరణ నాయకులు శ్రీ డి ఆదినారాయణ, శ్రీ మంత్రి రాజశేఖర్, డాక్టర్ మంత్రి ధర్మ ప్రసాద్ (తంబి), శ్రీ రమణారావు, ప్రెసిడెంట్ విశ్వాస్ హాజరై ప్రసంగించి కీ.శే. సన్యాసయ్య గారి ప్రాముఖ్యతను స్వతంత్ర సమరంలో వివరించారు.

# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్

## కోర్టు సముదాయ భవనాలు నిర్మాణానికి నిధులు మంజూరుకు వినతి పత్రం

బొబ్బిలి టీడీపీ కూటమి ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కే.కే రంగారావు బేబి నాయన ని కలిసి, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు శ్రీ పట్నాయకుని మోహన్ మురళి కుమార్, మరియు ఇతర సభ్యులు ఇచ్చిన సమస్యని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి తీసుకువెళ్లి నిధులు మంజూ రయ్యేలా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



## బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డిమాండ్

ఈనెల 28వ తేదీన పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టబోతున్న బడ్జెట్లో బీసీల సంక్షేమానికి లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయింపులు జరపాలని బీసీ జనసంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బుడుమూరు రాజేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు పన్నులు కడుతున్నారని, కాని బీసీలకు కావాల్సిన బడ్జెట్ కేటాయింపు జరగడంలేదని, బీసీల కులగణన జరిపి, దాని ప్రకారం బడ్జెట్ కేటాయింపులు జరగాలని కోరారు.



## నూతన మంత్రులకు, అధికారుల కు అభినందనలు తెలిపిన శ్రీ యు.జె.ఎం. రావు

మన శిష్టకరణం ప్రముఖులు, ఏపి మెట్రో రైల్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన శ్రీ యు.జె.యమ్ రావు, IRAS, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిని, గౌరవ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ మంత్రి శ్రీ పి నారాయణగారిని, గౌరవ పార్లమెంటు సభ్యులు, విశాఖపట్నం, శ్రీ యమ్ భరత్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్నందజేసి అభినందనలు తెలియజేశారు.

విశాఖపట్నం మెట్రో ప్రాజక్టు గురించి గౌరవ మంత్రి శ్రీ నారాయణ గారితో విపులంగా చర్చించి, ప్రజాప్రయోజనాలను వివరించి వారి సహకారాన్ని అర్థించారు. వారు సానుకూలంగా స్పందించడం విశాఖ ప్రాంతవాసుల కల త్వరలో నెరవేరేదిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆశిద్దాం.

అలాగే గౌరవ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ, అర్బన్ డెవలప్మెంట్ మినిస్ట్రీ శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ గారిని మరియు విశాఖపట్నం జిల్లా నూతన కలెక్టర్ శ్రీ యమ్.యన్ హరేంధిర ప్రసాద్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్నందజేసి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ యుజెయమ్ రావుగారికి అభినందనలు తెలియజేద్దాం.



## శిష్టకరణ రుద్రభూమి పరిశుభ్రత మరియు పారిశుద్ధ్యం పనులు

పెడన శాసన సభ్యులు గౌ శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ అన్నగారి ఆదేశానుసారం గుడివాడ మెయిన్ రోడ్ లోని శిష్టకరణ రుద్రభూమికి పోవు ప్రధాన రహదారి మరియు పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత మరియు పారిశుధ్య నిర్వహణను శ్రీనివాస్ వీణం వారి ఆధ్వర్యంలో, కమిషనర్ గారి నిర్వహణలో, శానిటరీ ఇన్స్పెక్టర్ హరి కిషోర్ పర్యవేక్షణలో జరిపారు. ఇరువైపుల విపరీతమైన ముళ్ళ కంపలు మరియు మల మూత్ర విసర్జనలు స్థానికేతరులు చేస్తుండటం వల్ల విపరీతమైన తీవ్ర దుర్గంధం వలన అటు పోవు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎంఎల్ఏ గారి దృష్టికి రాగా తక్షణమే తగు చర్యలు కొరకు పురపాలక సంఘం వారు యంత్ర పరికరాలు మోహరించగా, శిష్టకరణ యువత ముందుకు వచ్చి రహదారులని శుభ్రపరచడం జరిగింది.

ఈ రహదారి బైపాస్ రోడ్ కి సమీపంలో ఉండటం వలన శాశ్వత ప్రాతిపదికన సిమెంట్ రోడ్ నిర్మాణం చేసిన యెడల పట్టణ ప్రజలకు మరియు స్థానికేతరులకు చాలా తక్కువ సమయంలో బైపాస్ రోడ్డు లోకి చేరడానికి మరియు సరిహద్దు రైతులకు చాల సౌకర్యంగాను పరిసర ప్రాంతాలు అందంగానూ ఆహ్లాదకరంగా నూ ఉపయోగకరం గాను పరిసరాలు ఉంటాయి అని ప్రజల అభిప్రాయం. ఈ రహదారి నిర్మాణం అందలి ఆవశ్యకతను స్థానిక ప్రజా ప్రతినిధులకు నాయకులకి అధికారులకు తెలపడం జరిగింది.

- శ్రీనివాస్ వీణం



# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్



## హెల్పింగ్ హాండ్స్ కార్యక్రమం 26, మెడికల్ ఎమర్జెన్సీ ఈవెంట్ నెంబర్ 4 విజయవంతం

విశాఖ జిల్లా పెదగంట్యాడ వాస్తవ్యులు .... శ్రీమతి పట్నాయుకుని కృష్ణవేణి గారు, ఈమె భర్త పేరు. శ్రీ పట్నాయుకుని శ్రీనివాసరావు (53) ఇతను గత కొంత కాలంగా ఆరోగ్యం బాగులేక ఇంటివద్దనే వుండుట కారణముగా ఆర్థిక ఇబ్బందుల్లో జీవనం సాగిస్తున్నారు...అయితే గతంలో వీరి ఆర్థిక ఇబ్బందుల వలన, ఇంటర్ 2 వ సంవత్సరం కాలేజీ ఫీజ్ కట్టలేక, వారి అమ్మాయి ఇంటర్ చదువు మధ్యలో ఆగిపోయి, ఇంటికి పరిమితం అవ్వడంతో...మన శిష్ట హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ తరపున మినీ ఈవెంట్ 1 ద్వారా తేది 19.12.2023 న ₹17,000/- చెక్ ను కాలేజీ ఫీజ్, పరీక్ష ఫీజులకు గాను కాలేజీ పేరున చెక్కు ఇచ్చి, వారి అమ్మాయిని చదువు కొనసాగించడానికి తోడ్పడడం వలన ఆ అమ్మాయి ...ఇంటర్ లో ఉత్తీర్ణత సాధించి, ప్రస్తుతము డిగ్రీ గవర్నమెంటు కాలేజీ లో చదువుటకు చేరుతుంది

26 సేవా కార్యక్రమం ద్వారా గ్రూప్ బంధువుల సమక్షంలో తెలియజేసి సహాయం కోరగా, గ్రూప్ లో 61 మంది దాతలు సహాయం చెయ్యగా మనకి అందిన మొత్తం అమౌంట్ 46 429 /- . ఇందులో తేదీ 21 07 2024 న పెదగంట్యాడ లో మన టీం శ్రీ పక్కి ఉమా మహేశ్వర రావు గ, శ్రీ పక్కి శేఖర్ , శ్రీ బాసూరి శ్రీనివాసరావు ు సమక్షంలో ఆరు నెలల పెండింగ్ లో ఉన్న రెంట్ 14 000 /- (అడ్వాన్స్ 10,000 /- మినహాయించి ) ను షాప్ ఓనర్ బి. ఎస్.ఆర్.వి.వి. పెంటాజి రావు కు అందించాము

. తదుపరి తేదీ 27 07 2024 న అనకాపల్లి లో శ్రీమతి పట్నాయుకుని కృష్ణవేణి గారిని తీసుకు వెళ్లి మన టీం శ్రీ పక్కి ఉమా మహేశ్వరరావు గారు మరియు శ్రీ పక్కి శేఖర్ గారి ఆధ్వర్యంలో 16650 విలువ చేసిన క్లాత్ మెటీరియల్ ను మరియు 2923 /- విలువ చేసిన ఫాన్సీ మెటీరియల్ ను మరియు పెదగంట్యాడ నుండి అనకాపల్లి వరకు రాను పోను చార్జీలు 250 /- ను శ్రీమతి పట్నాయుకుని కృష్ణవేణి గారికి ఇవ్వడం జరిగింది

తదుపరి మొత్తం అందిన అమౌంట్ లో పైన తెలిపిన అమౌంట్ లను మినహాయించగా మిగిలిన అమౌంట్ 12606 ను మన సంస్థ చెక్ రూపంలో చెక్ నెంబర్ 013607 ను తేదీ 28 . 07 . 2024 న అనగా ఆదివారం మన టీం శ్రీ పక్కి ఉమా మహేశ్వర రావు గారు, శ్రీ పక్కి శేఖర్ గారు, శ్రీ బాసూరి శ్రీనివాసరావు గారి సమక్షంలో శ్రీమతి పట్నాయుకుని కృష్ణవేణి గారికి అందించడం జరిగింది. అనంతరం ఇంటిదగ్గరే షాప్ ని వారి చేత ప్రారంభించడం జరిగింది. ఇక్కడితో మన 26 వ సేవా కార్యక్రమం ముగిస్తున్నాము

2) మెడికల్ ఎమర్జెన్సీ ఈవెంట్ 4 , విజయనగరం వాస్తవ్యులు శ్రీ బెహరా వెంకట కామేశ్వర రావు గారు, వయస్సు 54 , ఇతని భార్య శ్రీమతి బెహరా సుజాత గారు గత కొంత కాలం గా కడుపు లో కాయ కారణంగా రేడియెన్సు చేస్తున్నారు. ప్రతి రోజు మెడికల్ ఖర్చు , ట్రాన్స్పోర్ట్ కలిపి 2500 /- అవుతుంది. ఆరోగ్య శ్రీ కార్డు ఉన్న ఇప్పటికి వాళ్ళకి అయినా ఖర్చు 270000 అయినది అని వ్రాతపూర్వకంగా మనకి తెలియజేసారు. ప్రస్తుతం ఆయనది ప్రైవేట్ ఉద్యోగం నెలకు 10000 /- జీతంతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. వీరి భార్య వైద్యం నిమిత్తం సహాయం చెయ్యమని మన శిష్ట హెల్పింగ్ హాండ్స్ ని ఆశ్రయించారు. మన 26 వ సేవా కార్యక్రమము ముగిసిన తరవాత అదే వేడుకలోనే మన నెలసరి అత్యవసర మెడికల్ ఫండ్ నుండి 20000 /- విలువ చేసిన మన సంస్థ చెక్







నెంబర్ 013605 / 28 . 07 2024 న శ్రీ బి.వి.ఎస్. కామేశ్వర రావు గారికి మన టీం శ్రీ పక్కి ఉమా మహేశ్వర రావు గారు, శ్రీ పక్కి శేఖర్ గారు, శ్రీ బాసూరి శ్రీనివాసరావు గారి సమక్షంలో అందించడం జరిగించి. ఇక్కడితో మెడికల్ అత్యవసర ఈవెంట్ 4 కూడా ముగించడం అయ్యింది.

## శ్రీకాకుళం జిల్లా కార్యవర్గ సమావేశం

శ్రీకాకుళం పట్టణంలోని మహలక్ష్మినగర్ కాలనీలోని మన స్వంత శిష్టకరణ కమ్యూనిటీ హాల్ లో 30-6-2024 ఆదివారంనాడు శ్రీకాకుళం జిల్లా శిష్టకరణ సంఘం వారి కార్యవర్గ సమావేశం మరియు మండలస్థాయి ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశం జయప్రదంగా జరిగాయి. ఈ సమావేశంలో జిల్లా సంఘం మరియు శ్రీకాకుళం పట్టణ సంఘం అభివృద్ధికి చేపట్టవలసిన కార్యక్రమాల గురించి క్షుణ్ణంగా చర్చించడం జరిగినది. శ్రీ డబ్బీరు శ్రీనివాసరావు గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు గారు హాజరయి సూచనలందించారు.



# సౌభ్రాతృత్వ పుట – తెలంగాణ

## హెచ్.ఆర్ సమ్మిట్ లో డా. రాజేష్

హైదరబాద్‌లోనీ హైటెక్స్ ప్రాంగణంలో వివిధ మల్టీ నేషనల్ పరిశ్రమలకు చెందిన హెచ్.ఆర్ మేనేజర్లు బిగ్ హెచ్.ఆర్ సమ్మిట్ నిర్వహించారు. ఈ సమ్మిట్‌లో ఐతమ్ ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్, జే.ఎన్.టీ.యూ జీవీ సిండికేట్ సభ్యులు డాక్టర్ బుడుమూరు రాజేష్ విశిష్ట అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ విద్యాలయాలతో పరిశ్రమలు అనుసంధానం చాలా అవసరమని, తద్వారా పరిశ్రమలకు విద్యార్థుల నుంచి ఎటువంటి నైపుణ్యాభివృద్ధి కోరుకుంటున్నారో తెలుస్తుందన్నారు. పరిశ్రమలు వారి సీ.ఎస్.ఆర్ యాక్టివిటీస్‌లో భాగంగా కళాశాలను సందర్శించి విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి, ఐటీ రంగంలో నూతన మార్పులపై అవగాహన కల్పించి తద్వారా ఉపాధి అవకాశాల కల్పనలో సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఐకాన్ సీఈవో క్రిష్, వివిధ మల్టీ నేషనల్ కంపెనీకు చెందిన హెచ్.ఆర్ ప్రతినిధులు, అకాడమీ మేధావులు, వివిధ ప్రతినిధులు పాల్గొన్నారు.



## తెలుగు అకాడమీ ముఖ్య అతిథిగా శ్రీ కృష్ణారావు శిష్టకరణం




గురుపూర్ణిమ సందర్భంగా తెలుగు అకాడమీ వారు పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, నాంపల్లి లో, నిర్వహించిన సంస్కృత కార్యక్రమంలో, మన AISKA జాతీయ అధ్యక్షులు శ్రీ డబ్బీరు కృష్ణారావు శిష్టకరణం ముఖ్య అతిథిగా, ఉత్తమ గురువులను సత్కరించారు.



# సౌభ్రాతృత్వ పుట – మహారాష్ట్ర

## నాగ్‌పూర్‌లో పదవీ విరమణ కార్యక్రమం

శ్రీ. పి. శ్రీనివాసరావు, నాగపూర్ శిష్టకరణం సంఘం ఆర్థిక ప్రధానిగా, నాగపూర్ సెక్షన్ ఇంజినీర్‌గా 29 సంవత్సరాలు మరియు 6 నెలల కాలం సేవచేసి, 30.6.2024 న రోజున విరమించారు. ఆయన మొత్తం సేవా కాలంలో ఒకరోజు కూడా గైర్హాజరుగా లేదా ఏవైనా నేరారోపణలు లేదా శిక్షలుండలేదు. ఎప్పుడూ ఆయన సూపరియర్ ఆఫీసర్లు ఆయన నిబద్ధత, చల్లని మనస్తత్వం, సిబ్బందితో వ్యవహరించే తీరు మరియు ధార్మికంగా పనిచేసే ప్రతిభను మెచ్చుకుంటారు.




అలాగే, ఆయన వాలీబాల్ ఆటగాడిగా సి.ఇ.సి. రైల్వే నాగపూర్ విభాగం కోసం ప్రాతినిధ్యం వహించారు మరియు బాల్ బ్యాడ్మింటన్ ఆటగాడిగా నాగపూర్ జిల్లా కోసం 9 సంవత్సరాల కెప్టెన్‌గా ఉన్నారు. మహారాష్ట్ర రాష్ట్రం కోసం సీనియర్ నేషనల్స్‌లో రెండు సార్లు కెప్టెన్‌గా ఉన్నారు.

ఆయన మన అల్ ఇండియా శిష్టకరణం సంఘం కార్యవర్గ సభ్యుడూ, నాగపూర్ జిల్లా శిష్టకరణం సంఘం ఆర్థిక ప్రధానుడూ కూడా ఉన్నారు.

కాబట్టి, ఆయనకు ఆరోగ్యం మరియు సంపదతో శుభాకాంక్షలు తెలుపుదాం.

# కలం స్నేహితులు

## చిత్ర కవితలు

గ్రూప్ నియమానుసారం ప్రతి బుధ వారం చిత్ర కవితలు జరుగుతాయి. సభ్యులు ఒక చిత్రాన్ని చూసి, ఆలోచనాత్మకంగా వ్యక్తీకరించిన కవితలను 10 పంక్తులకు మించకుండా రాయాలి. 2024 JJuly నెలలో చిత్ర కవితలు కార్యక్రమానికి ఇచ్చిన చిత్రాలు ఇక్కడ ఉన్నాయి.

*- గౌరిప్రసాద్ కరకవలస, చిత్రకవిత నిర్వాహకుడు, అడ్మిన్స్ బృంద, కలం స్నేహితులు కళావేదిక*






## జాతీయ తెలుగు యువరచయితల సమ్మేళనం

విజయవాడలో 28-12-2024 మరియు 29-12-2024 శని,ఆదివారాలలో కృష్ణాజిల్లారచయితలసంఘం మరియు ప్రపంచ తెలుగురచయితలసంఘం ఆధ్వర్యంలో National Telugu Young Writers Conference..జాతీయ తెలుగు యువరచయితల సమ్మేళనం నిర్వహించబడుతోంది. యువరచయితలందరూ అలాగే సీనియర్ రచయితలందరూకూడా తప్పక పాల్గొని జయప్రదం చేయవలసినదిగా నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

నిర్వాహకులు ఇప్పటికి ఐదుసార్లు తెలుగురచయితల మహాసభలు అత్యంత ఘనంగా నిర్వహించిన సంగతి సర్వజనవిదితమే.

40సం.ల లోపువయసున్న యువరచయితలకు ప్రాముఖ్యతనిచ్చి వారికి ప్రత్యేక కార్యశాల నిర్వహించబడుతుంది.దీనిలో లబ్ధప్రతిష్టులయిన సీనియర్ సాహితీకారులు శిక్షణనిస్తారు.మంచి అవకాశం.

పాల్గొన్నవారందరూ ప్రతినిధి రుసుము రూ 500 చెల్లించి రశీదుపొందగలరు.

పాఠశాలలలో..కళాశాలలలో చదువుచున్న విద్యార్థులుకూడా పాల్గొనవచ్చును.వారు వారి స్కూలు / కళాశాల నుండి ధృవీకరణపత్రం తీసుకుని వచ్చినచో ప్రతినిధి రుసుము రూ 500 చెల్లించనక్కరలేదు.

అందరికీ ఆహ్వానము.యువరచయితల సమ్మేళనమే అయినా సరే రచయితలందరూ పాల్గొనవచ్చును. రూ 500 ప్రతినిధిరుసుమును 30-9-2024 లోగా 9391238390 నెంబరుకు ఫోన్ పే..యుపిఐ ద్వారా చెల్లించి రశీదుపొందగలరు. ఆ రశీదును సభావేదికవద్ద చూపించవలసిఉంటుంది. రెండురోజులు బ్రేక్ ఫాస్టు,లంచ్ , డిన్నర్ , టీ మరియు స్నాక్స్ ఏర్పాటుచేయడం జరుగుతుంది.

వివరాలకు అధ్యక్షులు శ్రీ గుత్తికొండ సుబ్బారావు 9440167697 నకు గానీ, ప్రధానకార్యదర్శి శ్రీ జి వి పూర్ణచంద్ 9440172642 నకు గానీ సంప్రదించగలరు.



కృష్ణాజిల్లా రచయితల సంఘం మరియు ప్రపంచ తెలుగు రచయితల సంఘం

జాతీయ తెలుగు యువ రచయితల సమ్మేళనం

National Telugu Young Writers Conference

2024 డిసెంబరు 28, 29 తేదీలలో విజయవాడ

[illegible]

| | | |
|---|---|---|
| గౌరవాధ్యక్షులు | అధ్యక్షులు | ప్రధాన కార్యదర్శి |
| మండలి బుద్ధప్రసాద్ | గుత్తికొండ సుబ్బారావు, 9440167697 | డా. జి. వి. పూర్ణచందు 9440172642 |

ప్రకటన కరపత్రం..విద్యార్థుల ధృవీకరణపత్రం ఫార్మాట్ దీనితో పాటు జతచేయడం జరిగినది.చూడగలరు.

మీ సమాచారంకోసం మాత్రమే పెట్టిన ఈ మేసేజ్ ని సాహితీకారుల , టీచర్ల ,లెక్చరర్ల ,కవులు,రచయితల గ్రూపులకు ఫార్వార్డు చేయగలరు.ధన్యవాదాలు

**Letterhead of the institution**

తేదీ

విద్యార్థి ధ్రువపత్రం

కార్యదర్శి,

జాతీయ తెలుగు యువ రచయితల సమ్మేళనం 2024

విజయవాడ

మీరు జరుపుతున్న జాతీయ తెలుగు యువ రచయితల సమ్మేళనం 2024 కార్యక్రమానికి మా విద్యాలయం నుండి

_________________________________________________ __________ పాల్గొనగోరుతున్నారు. ------------------ ---------------------- అంశంపై శిక్షణకు అభ్యర్థిస్తున్నారు.

ఈ విద్యార్థికి ప్రతినిధి రుసుము మినహాయింపు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

సంతకం

హోదా

# కలం స్నేహితులు

## సాహితీ సేవలో శిష్టకరణాలు – జులై 2024



1) పూర్వ ఉపరాష్ట్రపతి, పద్మవిభూషణ్ మాన్యశ్రీ యం వెంకయ్య నాయుడు గారికి ప్రభాకిరణాలు పుస్తకం సమర్పిస్తున్న కవి శేఖరమంత్రి ప్రభాకర్ 9-7-2024, విశాఖలో.




2) విజయ నిఘంటు చంద్రిక ఆవిష్కరణ సభలో శేఖరమంత్రి ప్రభాకర్ అధ్యక్షుడు సహృదయసాహితి గారిని సత్కరిస్తున్న దృశ్యం 10-7-24



3) ఆన్‌లైన్ పోటీల్లో 9వ, 10వ స్థానాల్లో శిష్టకరణం సభ్యులు, శ్రీ ఉద్దండరావు రామన్‌బాబు, శ్రీ పట్నాయికుని రామకృష్ణారావు (రామతాత), గెలుపొందినట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ మోటూరి నారాయణరావు తెలిపారు.



జాతీయ అధ్యక్షుడు డా.పి.ఆర్.ఎస్.ఎస్.ఎన్. మూర్తి వారిద్దరినీ అభినందించారు అలాగే శ్రీ కుప్పిలి రాజారావు, శ్రీ డబ్బిరు శ్రీకాంత్, శ్రీ కుదమ తిరుమలరావు, శ్రీ యంపిఆర్ పట్నాయక్, శ్రీ అరసాడ సూర్యనారాయణ రావు, శ్రీ బలివాడ వేణుగోపాలరావు, శ్రీమతి విజయకుమారి పాల్గొని బహుమతులు గెలుచుకున్నారు.

4) వర్తమాన హిందీ సాహిత్యంలో మంచిపేరు గడించిన కవి, రచయిత, సాహితీవేత్త రవీంద్రశుక్ల రచించిన మహాకావ్యం"శత్రుఘ్నచరిత్' అని సహృదయ సాహితి సంస్థ అధ్యక్షుడు శేఖరమంత్రి ప్రభాకర్ పేర్కొన్నారు. సహృదయ సాహితి ఆధ్వర్యంలో విశాఖపట్నంలో జరిగిన సాహిత్య కార్యక్రమంలో డా. సి.హెచ్. నిర్మలాదేవి ముఖ్య వక్తగా ప్రసంగించారు. సభకు అధ్యక్షత వహించిన ప్రభాకర్ మట్లాడుతూ రామాయణంలో అసంఖ్యాక పాత్రలు ఉన్నప్పటికీ రాముని సోదరుడు శత్రుఘ్నుని పాత్రను కొద్ది మంది రచయితలే విశ్లేషించారన్నారు. శ్రీ కుప్పిలి భీమేశ్వరరావు కూడా ఈ సభలో పాల్గొన్నారు.




5) కవనవనంలో తిరుమలరావు కవిత

ఆముదాలవలస విశ్వ సాహితి విడుదల చేసిన కవనవనంలో, జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత, కడుము హైస్కూల్ ఎస్.ఎస్ మాస్టారు, రాజాం రచయితల వేదిక సభ్యులు కుదమ తిరుమలరావు కవితకు స్థానం లభించింది.




6) కవితాశీర్షిక: దాశరథీ గురుభ్యోనమః

మహాకవి దాశరథి కృష్ణమాచార్య గారి శతజయంతి ఉత్సవాల సందర్భంగా కరీంనగర్ - భవానీ సాహిత్య వేదిక వారు తేది.జూలై 21, 2024 నాడు అంతర్జాల వేదికగా నిర్వహించిన కవి సమ్మేళనంలో పాల్గొని కవితాగానం చేసి ప్రశంసలందుకున్న శరత్కవి డబ్బీరు వి. ఆర్. మూర్తి, హైదరాబాద్




7) శ్రీ పట్నాయకుని రామకృష్ణ రావు (రామతాత ) చే తినరా మైమరిచి కవిత కు తెలుగు వెలుగు సాహిత్యవేదిక వారిచే ...




## సంవత్సరం పూర్తి చేసుకున్న శ్రీ ప్రభాకర్ గారి ద్వాదశ న్యస్తాక్షరి



కలం స్నేహితులు సమూహంలో ప్రతి లక్ష్మివారం న్యస్తాక్షరికి, ఏడాదిగా ద్వాదశ కవితలు అంటూ 12 కవితలు ఇచ్చిన అక్షర క్రమం లో రాసిన శ్రీ డబ్బీరు ప్రభాకర్, రాయపూర్, దాదాపు 133 పేజీ లా పీడీఎఫ్ తయారు చేసి కవితాప్రియుల కు ఆనందం కలిగించారు.

తేదీల వారీగా, న్యస్తాక్షరి కార్యక్రమం లో ఇచ్చిన అక్షరాలు ఇక్కడ చూడవచ్చు:

https://acrobat.adobe.com/id/urn:aaid:sc:AP:56c2097c-3f10-40c7-be21-b56bfc83a955

ఒక్కో తేదీకి 12 పద్యాల సంకలనం ఇక్కడ చూడవచ్చు:

-4067-5d81-https://acrobat.adobe.com/id/urn:aaid:sc:AP:7fa8c319c1b0dc30dd1e-c0e9

# వివాహ వేదిక



Vivaha Vedika

వివాహ వేదిక

వివహ వేదిక లేఖ తరఫు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.

## భావి వధూవరులు



| | |
|---|---|
| పేరు | భవ్య కాంతి |
| ఇంటిపేరు | అల్లిన |
| తండ్రి పేరు | ఎ.శ్రీనివాసరావు |
| గోత్రం | |
| పుట్టిన తేది | 23-Oct-1993 |
| నక్షత్రం | |
| ఎత్తు | 5' 4" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై.లి. ఉద్యోగి సింగపూర్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ |
| పనిచేసే స్థలం | సింగపూర్ |
| విద్యార్హత | BS -LIFE SCIENCE- |
| ప్రాధాన్యత | డాక్టర్, సాఫ్ట్వేర్, మంచి కుటుంబ నేపథ్యం |

| | |
|---|---|
| పేరు | ప్రియాంక |
| ఇంటిపేరు | మంగరాజు |
| తండ్రి పేరు | ఎం.శివ ప్రసాద్ |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 20-Apr-1996 |
| నక్షత్రం | కృతిక |
| ఎత్తు | |
| రంగు | |
| వృత్తి | ప్రై.లి. ఉద్యోగి ఇన్ఫోసిస్ |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | లక్ష్మీ ప్రసన్న |
| ఇంటిపేరు | కొట్టిప |
| తండ్రి పేరు | |
| గోత్రం | |
| పుట్టిన తేది | 20-Mar-1997 |
| నక్షత్రం | ఆశ్లేష |
| ఎత్తు | 5' 1" |
| రంగు | తెలుపు |
| వృత్తి | వ్యవసాయ మార్కెట్ కమిటీ |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | B.SC |
| ప్రాధాన్యత | |



| | |
|---|---|
| పేరు | సాయి కిరణ్ |
| ఇంటిపేరు | గర్భం |
| తండ్రి పేరు | జి.తిరుపతిరావు |
| గోత్రం | |
| పుట్టిన తేది | 5-Aug-1991 |
| నక్షత్రం | |
| ఎత్తు | |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై.లి. ఉద్యోగి HSBC |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | MBA |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | ప్రవీణ్ కుమార్ |
| ఇంటిపేరు | నాగుమంత్రి |
| తండ్రి పేరు | N.V. సన్యాసి రావు |
| గోత్రం | అగిరస |
| పుట్టిన తేది | 19-Apr-1992 |
| నక్షత్రం | విశాఖ |
| ఎత్తు | 5' 8" |
| రంగు | |
| వృత్తి | ప్రై.లి. ఉద్యోగి టీజయ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |
| పనిచేసే స్థలం | అమ్మలాపురం |
| విద్యార్హత | B.SC |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | ఈశ్వర్ ప్రసాద్ |
| ఇంటిపేరు | మణిపాత్రుని |
| తండ్రి పేరు | దివంగత ఎం. కోటేశ్వరరావు |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 27-Jul-1992 |
| నక్షత్రం | ఆరుద్ర |
| ఎత్తు | |
| రంగు | |
| వృత్తి | ప్రై.లి. ఉద్యోగి ఇన్ఫోసిస్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | రాజా రమేష్ |
| ఇంటిపేరు | కొండవలస |
| తండ్రి పేరు | దివంగత కె. వెంకట్ రావు |
| గోత్రం | అత్రేసా |
| పుట్టిన తేది | 10-Oct-1977 |
| నక్షత్రం | ఆశ్లేష |
| ఎత్తు | 5' 4" |
| రంగు | తెలుపు |
| వృత్తి | వ్యాపారం ఆటోమొబైల్ |
| పనిచేసే స్థలం | హిరమండలం |
| విద్యార్హత | HSC / INTER |
| ప్రాధాన్యత | DOB- '78-"82 : స్నేహపూర్వక కుటుంబం |

| | |
|---|---|
| పేరు | అనిరుధ్ |
| ఇంటిపేరు | సదాశివుని |
| తండ్రి పేరు | సంజీవ్ పట్నాయక్ |
| గోత్రం | శ్రీవత్స |
| పుట్టిన తేది | 28-Nov-1994 |
| నక్షత్రం | |
| ఎత్తు | 5' 4" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై.లి. ఉద్యోగి ప్రైవేట్ కంపెనీ MNC |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | MBA |
| ప్రాధాన్యత | పని చేయని అమ్మాయి |

### మరిన్ని ప్రొఫైల్స్ ఆన్ లైన్ లో

ఈ పేజీలో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికే. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA

ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

*ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి: https://skiv.online/VivahaVedika/ ... వివరాలకు సంప్రదించండి: నరేష్ దశిమంత్రి - 96405 67625*

# శిష్టకరణ ఉద్యోగార్థులు

ఈ పేజీ శిష్టకరణం వెల్ఫేర్ అసోసియేషన్, హైదరాబాద్ వారి సౌజన్యంతో.

ఈ పేజీలో కొత్త ఉద్యోగ అవకాశాల కోసం చూస్తున్న శిష్టకరణం అభ్యర్థుల సంక్షిప్త ప్రొఫైల్స్ ఇవ్వడం జరిగింది. శిష్టకరణ పారిశ్రామికవేత్తలు, ప్రభావవంతమైన స్థానాల్లో ఉన్నవారు, లేదా పరిశ్రమలో సహాయం చేయగల పరిచయస్తులు ఉన్నవారు సాధ్యమైనంత వరకు ఉపాధి అవకాశాలున్నచోట మన అభ్యర్థులను పరిగణనలోకి తీసుకోవాలని మేము అభ్యర్థిస్తున్నాము.

| | | | |
|---|---|---|---|
| Harika Palavalasa Id: 1<br>B. Tech., Electrical, 2023<br>Fresher with Python and office tools skills | Sriharsha Munagavalasa Id: 3<br>B. Sc., Computer Sc, 2019<br>Networking, lan connection,internet troubleshooting,system troubleshooting, | Naveen Kumar Gadagamma Id: 4<br>B. Com., Commerce, 2020<br>Fresher with commerce background | Jeeshitha V Id: 5<br>B. Tech., CSE, 2023<br>C, Java,Python,JS,HTML,CSS, Database management , MySQL., AI, Web |
| Srilekha Behara Id: 6<br>MBA , Finance<br>SAP Security & GRC; System Operator 8 months | Ramya Gara Id: 7<br>B. Tech., CSE, 2022<br>Fresher with SQL, DataBase, Developer | Swaranalatha P Id: 9<br>B. Com., MBA, HR, 1999<br>As teacher 10 yrs. PGD Biz Mgt, PGDCA | Harshavardhan Patnaik Uriti Id: 10<br>B. Tech., ECE, 2023<br>Fresher with C, Basics of Java Skills |
| Srinivas Kottakki Id: 11<br>M.A., M.A<br>Marketing Manager 8 years, PG Certificate in Mgt 1yr | Chandana Rani Regulavalasa Id: 12<br>B. Tech., ECE, 2023<br>SAP MM Associate Consultant and Business Process and Integration of MM | Swetha Lakshmi Nagumantri Id: 13<br>B. Tech., CSE, 2023<br>JavaScript, HTML5, CSS3., SQL, OPPS | Dinesh Kumar Patnaik D Id: 14<br>MBA, 2021<br>Senior process trainer for new hires |
| Bhuvana Shanmukha Anajali K Id: 17<br>B. Tech., CSE, 2024<br>Student | Promod Patnaik Id: 19<br>B. Com., MBA, 2019<br>Dispatch/Inventory Ops., Executive in Outbound department in FLIPKART | Anuradha Ramadugu Id: 21<br>Graduate, 2005<br>14 years exp. in extensive Branch Banking, strategic thinker & team builder. | Baggam Pavan Kumar Id: 22<br>Diploma , Mechanical, 2012<br>5 years in Safety, Adv. Dip. In Fire & Safety. Worked POWER MECH, 2x660 mw |
| Prasanna Teja K Id: 24<br>B. Sc., Computer Sc, 2019<br>4 years as Mee Seva Computer Operator | Ramana Murthy Karakavalasa Id: 25<br>B. Com., 1994<br>Marketing ; 20 years is Vizag Steel Plant | NagaGayathri Dadhi Rao Id: 26<br>B. Com., 2014<br>1 year - Voice Process; 6+ years previously in Banking and Operations. | Swathi Ananthapatnaikuni Id: 27<br>MCA, MCA., 2014<br>Exp. In backend Java; Software design & dev; Java Web dev. using JSP and Servlets |
| Prataparao Srinivasa Bhargav Id: 28<br>B. Tech., IT, 2021<br>Exp. in Machine Learning (Textract) at AWS; HTML, CSS, BOOTSTRAP | Venkata Siva Balaji Itika Id: 29<br>MCA, MCA., 2022<br>Well conversant with C, C++, C#, Java and Python | Tarun Kumar Ponnada Id: 30<br>B. Tech., CSE, 2017<br>2 yrs in SW Dev; Informatica Power Center 10.5, Wins Cp, Putty, JIIRA, Citrix | Kuppili Sai Adithya Id: 32<br>B. Sc., MPC, 2014<br>5.7 yrs (IT, Telecom, Bank), 3 years in Analysis and Telecom billing operations. |
| Sairaaj Patro Y Id: 33<br>B. Tech., ECE, 2023<br>Python, C++ ,SQL , Express.js, MongoDB, REST APIs , MySQL, Matlab | Deepak Kumar Id: 34<br>B. Tech., CSE, 2023<br>Data Analytics, Data Visualization, MS-SQL, MS-Power BI,Tableau,Python; | Panchali Akshaya Patnaik Id: 35<br>B. Tech., ECE, 2024<br>In B. Tech final year ith AWS AI-ML Virtual Internship | Prasanthi Raghupatruni Id: 36<br>B. Tech., ECE, 2022<br>Data science using Python; Big Data, Data Analytics concepts, R- programming. |
| Cherukuwada Poojitha Rani Id: 37<br>B. Tech., Civil, 2023<br>C language and AUTO CAD | Cherukuwada Geetha Bhargavi Id: 38<br>B. Tech., Mechanical, 2022<br>CATIA in ANUCET in association with APSSDC, SQL, Python | Bharat Kumar Kagapu Id: 39<br>B. Sc., B. Sc<br>12+years experience in the business management and having proven success | Gunuru Satya Venkata Vinay Id: 40<br>B. Sc., MPC, 2022<br>Fresher with Chemistry Background |
| Vappangi Umesh Jayachand Id: 41<br>B. Tech., Mechanical, 2023<br>CATIA V5,AutoCAD,Solid Works,Autodesk Fusion 360, Nx CAD, Cero, ANSYS, CNC | Murali Krishna S Id: 42<br>B. Com.<br>12 yrs insurance, banking, SBI Life; Role : Operations Senior Associate | Nagumantri L Narasimha Murthy Id: 43<br>MCA, MCA., 2014<br>Java (J2EE), 1.8 yrs exp. in SAP Hybris implementing E-Commerce application. | Sreelakshmi Uriti Id: 44<br>B. Tech., EEE, 2018<br>C#.Net,Web Technologies: ASP.Net, ASP.NET MVC; Microsoft SQL Server |
| K Sangeeta Patnaik Id: 45<br>Intermediate, MPC, 2013<br>MS-Word | Lavanya Naupada Id: 46<br>B. Tech., IT, 2023<br>SOC cyber attacks and tools | Kasimahanty Sruti Id: 47<br>B. Com., MBA, HR, 2023<br>Fresher 2023 passout | Soma Harish Id: 48<br>B. Sc., MBA, MBA, 2021<br>Hands on knowledge of UI Tools HTML-4 & 5, CSS-2 &3, Javascript, JQuery, AJAX, |
| B Jai Kishore Id: 49<br>B. Tech., IT, 2024<br>C, HTML, CSS, Python, Java(Basics) | Beram Onija Sri Durga Shravani Id: 50<br>B. Tech., IT, 202<br>Java,C Programming,C++ Programming,HTML | Baggam Id: 51<br>B. Tech., ECE, 2023<br>Basics in C, Python, HTML,Salesforce Admin and Manual Testing. | Durga Prasad Palivela Id: 52<br>MCA, MCA., 2003<br>12+Yrs. Exp in Testing, incl. 10+ years in manual testing Client/Server & Web Apps. |
| B Sai Sampath Id: 53<br>B. Tech., CSE, 2022<br>Certified in core java/J2ee & Oracle database (Sql,PLsql) | Dinesh Pedapenki Id: 55<br>B. Tech., ECE, 2023<br>Languages : C++, Python, Java Web Languages: HTML, CSS Database : | Vijaya Bhargavi Khandavalli Id: 56<br>MCA, MCA., 2023<br>Python with DSA, HTML&CSS, JavaScript, Angularjs, SQL | Karakavalasa Apoorva Sai Id: 57<br>B. Sc., CSE, 2023<br>Knowledge in Power BI and statistics and SQL |
| Manasa Rupamani Y Id: 58<br>B. Tech., ECE, 2015<br>3.5 yrs as "Jr. Engineer" Skills : C programming, Embedded C,M S Office | Valliswari Behara Id: 59<br>B. Sc., MPC, 2022<br>Core Java, OOPS, SQL, Python, JavaSript, HTML5, CSS3 | Yeswanth Kumar Id: 60<br>B. Sc., Chemistry, 2022<br>Internship on production operations; MS-Word, Excel, PowerPoint | Sujit Kumar Patnaik Id: 61<br>MBA, HR & Finance, 0<br>Internship on Employee Trg & Dev. Presently Asst. Officer (P&A) AT Venko |
| Godaba Baba Santosh Aditya Id: 62<br>B. Tech., ECE, 2024<br>C, Python, AI/ML | Madhava Kottesu Id: 63<br>B.A., H,E,P, 2012<br>Accounts experience in Pratibha College, Communication/Soft skills, English | Gandreti Shyam Kumar Id: 64<br>Diploma , Mechanical, 2022<br>Device Manufacturing, Assembling, Quality Control, SOPs/STPs, SAP | ఉద్యోగ ప్రదాతలు ఇక్కడ సంప్రదించవచ్చు: srinivaskasimahanthi@gmail.com లేదా 99594 73187.<br>అభ్యర్థులు బయోడేటా పంపవలసిన ఈమెయిల్ ఐడి: swajobmela@gmail.com. |

# భువన కరణం

## వైద్యుల దినోత్సవవేళ డాక్టర్ రామన్ స్మృతిలో...

- పేదల డాక్టరుగా ప్రత్యేక గుర్తింపు - ఆఖరి శ్వాసవరకూ అదేబాటలో పయనం.

- ధరణిలో దేవుడిగా వెలుగొందిన వైనం.

సాధారణంగా పేదప్రజలకు వచ్చే జబ్బులకంటే, ఆసుపత్రుల ఖర్చులే ఎక్కువగా వారిని బాధపెరుతుంటాయి. ఆసుపత్రి ఏదైనా, వందల్లో ఫీజులు, వేలల్లో పరీక్షలు వీటికి తోడు మధ్యతరగతి వాడిని ముంచేలా మందుల ధరలు. ఇలా వైద్యం పేరిట జరుగుతున్న వ్యాపారంలో జరిగే దోపిడీ అంతా ఇంతా కాదనే చెప్పాలి. అయితే పారిశ్రామిక ప్రాంతమైన గాజువాకలో పేద ప్రజలకు కనిపించే దైవంగా పేరుప్రఖ్యాతులు గడించిన డాక్టర్ కె.వి రామన్ స్థాపించిన సింహగిరి ఆసుపత్రి అందుకుభిన్నమనేది నిర్వివాదాంశమే. పేరుకు పెద్ద వైద్యుడే అయినా, నిరాడంబరంగా జీవితాన్ని జీవిస్తూ అంతకు మించి అతి సామాన్యంగా కనిపించే డాక్టర్ కెవి రామన్ స్థానికంగా మంచి హస్తవాసిగల వైద్యుడిగా, గుర్తింపు ఉండేది. సేవేమార్గంగా తన ప్రయాణాన్ని మొదలు పెట్టిన ఆయన తొలినాళ్ళ నుంచీ డబ్బుకు కనీస ప్రాధాన్యం ఇవ్వకుండా కటిక పేదవారికి కూడా నిస్వార్ధంగా వైద్యాన్ని అందించేవారు. ఆఖరి శ్వాస వరకూ నిర్విరామంగా రోగులకు సేవలందించి, జీవన ప్రయాణంలో అలసిసొలసి, శాశ్వత నిద్రలోనికి వెళ్లిన ఆయన, అక్కడి ప్రజల హృదయాలలో ఇప్పటికీ చిరంజీవిగానే ఉన్నారంటే అతిశయోక్తి కాదు.

ఆర్.ఎం.పీ డాక్టర్లు సైతం వందలు, వేలరూపాయలు వసూలు చేస్తున్నా, ఆయన స్థాపించిన ఆసుపత్రిలో కేవలం వందరూపాయల ఫీజుతో, కార్పొరేట్ వైద్యాన్ని పేదలదరికి చేర్చిన కారుణ్యమూర్తి డాక్టర్ కె.వి రామన్. అవ్వాతాతలను ఆత్మీయులుగా భావిస్తూ, వైద్యో నారాయణో హరి అన్న మాటను సాక్షాత్కరించేలా, వైద్యాన్ని వృత్తిగా కాకుండా మనుషులను బ్రతికించే మహాశక్తిగా మహోన్నత సేవలను అందించి, చిరస్మరణీయుడిగా చరిత్రలో తనకంటూ కొన్ని పేజీలను సుస్థిరంగా నింపుకున్న డాక్టర్ కె.వి రామన్. మరణించి ఐదేళ్ళు గడిచినా ఇప్పటికీ వైద్యుల దినోత్సవం రోజున పేదల డాక్టరుగా ఆయన సేవలను స్మరించుకోవడం గాజువాక వాసులకు పరిపాటిగా మారింది.

సింహగిరి చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో నిర్వహించిన 6వ వర్ధంతి కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో కలిసి ముందుగా నివాళులర్పించారు. అనంతరం పేదలకు వస్త్రాలు పంచి, స్వర్గీయ డాక్టర్ రామన్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసుపత్రి ఎండీ డాక్టర్ కళ్యాణ్, ట్రస్ట్ అధినేత డాక్టర్ జమున, రామసత్య మహేష్ డాక్టర్లు సంగీతలక్ష్మీ, మౌనిక, సిబ్బంది తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

అక్షరమే ఆయుధంగా, కథనాలే కర్తవ్యంగా పనిచేస్తూ, కడుపేదరికంలో బతుకు బండిని లాగుతున్న కలంవీరులకు కష్టకాలంలో డాక్టర్ కెవి 'రామన్ అందించిన వైద్యసేవలకు గాను గాజువాక పాత్రికేయసమాజం తరవున ఆ పేదల డాక్టర్ ఆరవ వర్ధంతి వేళ జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఆయన సేవల స్మరణలో "నేషనల్ న్యూస్ ఎక్స్‌ప్రెస్" అందిస్తున్న అక్షర నివాళి ఇది.

కల్లిదండ్రులు బ్రతికుండగానే వారిని ఆశ్రమాలలో చేరుస్తూ వారి ఆశయాలకు నీళ్లొదిలేస్తున్న పిల్లలను చూస్తున్న ఈ రోజుల్లోనూ తన తండ్రి వేసిన బాటలోనే నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తున్నారు డాక్టర్ కెవి రామన్ కుమారుడు, డాక్టర్ కళ్యాణ్.





రామన్ మరణాంతరం అసుపత్రి నిర్వహణ పూర్తి బాధ్యతలను తన భుజస్కంధాల వేసుకున్న డాక్టర్ కళ్యాణ్ తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకుంటున్నారు. వ్యాపార దృక్పదంతో దనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్న డాక్టర్లు సమాజంలోనూ తండ్రి వారసత్వాన్ని పుచ్చుకుని వైద్యానికి సేవాదృక్పదాన్ని జోడించి ప్రజలమన్ననలు పొందుతున్నారాయన. ప్రస్తుతం ప్రయివేటు ఆసుపత్రులలో బిల్లులు చూస్తే గుండెల్లో గుబులు పుడుతుంది ఏ హాస్పిటల్ కు వెళ్లనా డాక్టర్ ఫీజు కనీసం ఐదువందల నుండీ వెయ్యిరూపాయల వరకూ ఉంటుంది. అయితే ఇప్పటికీ కేవలం వంద రూపాయల ఫీజును మాత్రమే తీసుకోవడంతో పాటు అనారోగ్యంతో అసుపత్రి వచ్చేవారిని అక్కున చేర్చుకొని నిస్వార్ధంగా వైద్యం అందించటం డాక్టర్ కళ్యాణ్‌లోని గొప్ప లక్షణం. వైద్యపరమైన సహాయంతో పాటుగా మచ్చలేని మనిషిగా నిలిచిన తన తండ్రి డాక్టర్ రామన్ పేరుతో సింహగిరి చారిటబుల్ ట్రస్ట్ పేరును నామకరణంతో నెలకొల్పి ఆ ట్రస్ట్ ద్వారా పలు సేవాకార్యక్రమాలు సేవానిరతికి నిదర్శనమనే చెప్పాలి. చెదరని చిరునవ్వుతో వైద్యం అందిస్తూ తండ్రి బాటలో నడుస్తున్న డాక్టర్ కళ్యాణ్ సేవలు మరింత విస్తృతమవ్వాలని కోరుకుంటూ, ఆయనకు ఇవియే జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు.

## కుప్పిలి వెంకటేశ్వరరావు శత జయంతి ఉత్సవ సంచిక ఆవిష్కరణ

పొన్నూరు కళాపరిషత్ నిడబ్రోలు పొన్నూరు, గుంటూరు జిల్లా వారు సుప్రసిద్ధ రంగస్థల వ్యక్తి జయంతి సందర్భంగా 23వ ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి ఆహ్వాన నాటకాల పోటీలు జూన్ 8, 9, 10, 20, 24 లో నిర్వహించారు.

ఈ సందర్భంగా నటరాజు కుప్పిలి వెంకటేశ్వరరావు సత జయంతి ఉత్సవ సంస్థాన సంచికలను జూన్ 10వ తేదీన పరిషత్ వేదికపై ఆవిష్కరణ జరిగినది.

ఇందులో ప్రముఖుల అభిప్రాయాలు, శ్రీ కుప్పిలి వెంకటేశ్వరరావు గారిపై ఎన్టీ రామారావు కూడా చెప్పడం జరిగింది.

121 పేజీల ఈ శతజయంతి సంచికలో, ఆయన జీవిత చరిత్ర ఆయన నాటక అనుభవాలను తెలియజేశారు.

ప్రతి శిష్టకరణం తప్పకుండా చదవాలిసిన సంచిక.

మొత్తం 121 పగిలి లింక్ ఓపెన్ చేసి చదవగలరు,

సేకరణ- చౌధరి ప్రసాద్, బెంగళూరు

https://acrobat.adobe.com/id/urn:aaid:sc:AP:86c8d864-c497-4455-b496-40d877c4ff52












# ఆరోగ్యమస్తు

## క్షయ వ్యాధిపై అవగాహన ఉండాలి - డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు



శాస్త్ర సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినప్పటికీ మన మన అభివృద్ధిలోనూ, పురోగతి లోనూ ఈ టీ.బి నానాటికీ వెక్కిరిస్తూ ప్రధానంగా ఈ సమస్య సవాలు చేస్తుంది. ఇది ప్రాణాంతకమైన అంటువ్యాధి. కోవిడ్19 వచ్చిన తర్వాత ఈ టీ.బి మరణాలు మరింత పెరిగాయి. ప్రపంచంలో రోజుకు నాలుగు వేలకు పైగా ఈ టీ.బి మరణాలు సంభవిస్తున్నాయి.

అందువల్ల వీటిపై అవగాహన కల్పించడంతోపాటు సమూలంగా ప్రపంచ టీ.బి దినోత్సవం జరుపుతారు. 1882 సంవత్సరంలో రాబర్ట్ కోచ్ ఈ టీ.బి వ్యాధి కారక క్రిమిని మైక్రో బాక్టీరియం ట్యుబర్ క్యూలస్ ను కనుగొన్నందుకు ప్రజలకు అవగాహన పెంచాలని ప్రతి ఏడాది, క్షయ వ్యాధి దినోత్సవం జరుపుతున్నారు. 2024 వ సంవత్సరం నేపథ్యంలో "క్షయవ్యాధి నివారణ" అన్న లక్ష్యంతో ప్రపంచ టీ.బి దినం నిర్వహించాలని అంతర్జాతీయ ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చింది.

ఈ టీ.బి అనేది ఒక నిశ్శబ్ద శత్రువు. ఈ క్షయ వ్యాధి ముఖ్యంగా ఊపిరితిత్తులకి వస్తుంది మిగిలిన అవయవాలు కూడా వచ్చును. ఒకసారి మెడలోని లింఫ్ గ్రంథులకు వచ్చును. మరియు గర్భాశయనకు మూత్రపిండాలకు, వెన్నెముకకు, మెదడుకు, గుండెకు, ఇలా శరీరంలో ఏ అవయవాలు కైనా రావచ్చు, దీనికి స్త్రీ పురుష భేదం గాని వయోభేదం గాని లేదు.

కారణాలు ఏమనగా - మెరుగైన జీవన పరిస్థితులు, ఆరోగ్య సంరక్షణ సరిగా లేకపోవడం, పారిశుద్ధ్య లోపము, అవగాహన లేమి, ప్రధానంగా పేదరికము.

టీబీ వ్యాధి ముఖ్య లక్షణాలు ఏమనగా - మూడు వారాల కంటే ఎక్కువగా దగ్గు వస్తుంది. దగ్గినప్పుడు కఫము తో పాటు రక్తం కూడా పడుతుంది. సాయంత్రం రాత్రి సమయంలో చలితో కూడిన జ్వరం వస్తుంది. ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, రాత్రి చెమట పట్టడం, ఛాతీ పట్టేయడం, విపరీతమైన నీరసం, సుదీర్ఘమైన కాలం కీళ్ల నొప్పులు, కడుపులో నొప్పి, మూర్ఛలు, తలనొప్పి మొదలగునవి. ఒక క్షయ వ్యాధి ఒక రోగి నుండి 15 మందికి వ్యాపించే అవకాశం ఉంది. క్షయ వ్యాధి ఉన్న వ్యక్తి దగ్గినప్పుడు తుమ్మినప్పుడు వచ్చే తుంపర్ల ద్వారా ఎక్కువ వ్యాప్తి చెందును. కనుక దగ్గినప్పుడు తుమ్మినప్పుడు చేతులు గాని రుమాలు గాని అడ్డు పెట్టుకోవాలి. విటమిన్ డి లోపం వల్ల కూడా వస్తుంది.

క్షయ వ్యాధి నిర్ధారణ ఎలా - అనగా కఫాన్ని పరీక్ష చేయడం వలన మరియు కల్చర్ చేయడం వలన, ఆధునిక సి బి నాట్ పరీక్ష, ఆర్ టి పి సి ఆర్ పరీక్ష, ఛాతి ఎక్సే, హెచ్ ఆర్ సిటీ స్కాన్.

క్షయ వ్యాధి నివారణ ఎలా అనగా - క్షయ వ్యాధి అవగాహన కార్యక్రమంలో భాగంగా క్షయవ్యాధి ఉన్నవారు బయట ఎక్కడ పడితే అక్కడ ఉమ్ము వేయకూడదు, సమతుల ఆహారం తీసుకోవాలి, క్రమమైన వ్యాయామం చేయడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది, మద్యపానం, ధూమపానం వలన ఈ వ్యాధి వచ్చే అవకాశం నాలుగింతలు ఎక్కువ, మధుమేహం వ్యాధి ఉన్నవారికి ఈ వ్యాధి వచ్చే అవకాశం నాలుగు రెట్లు ఎక్కువ, కనుక రక్తంలోని గ్లూకోజు మోతాదులను నియంత్రణలో ఉంచుకోవాలి.

క్షయ వ్యాధి ఉన్నవారికి డాట్ ప్లస్ సైట్ ద్వారా చికిత్స అందిస్తారు. ప్రారంభంలోనే ఈ క్షయవ్యాధిని గుర్తిస్తే సంబంధిత వైద్యుడిని సంప్రదిస్తే ఇది పెద్ద ప్రమాదకరం కాదు.

పై విధంగా సమాజ సేవలో భాగంగా ది పి.ఎం.పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా కన్వీనర్ - విశాఖ జిల్లా - సామాజిక ప్రజా




# మన సంపదలు

## విదుర నీతులు

(గత సంచిక తరువాయి)

విదురుడు తన అంతర్, బాహ్య సునిసిత దృష్టితో సమాజాన్ని పరికించి మరియు విశ్లేషిస్తూ వ్రాశాడు. ధర్మరాజు సత్ప్రవర్తనను, దుర్యోధనుని దుష్ట ప్రవర్తనను మధించి నీతులు తెలియజేసాడని చెప్పుకోదగును.

తాను చెప్పిన నీతులు వర్తమానంలో ధృతరాష్ట్రునికి తెలియజేసినా అవి భవిష్యత్తులో పరిపాలకులకు కూడా దృష్టిలో పెట్టుకొని తెలియజేశాడని నాటి సామాన్య పాలకులకు అర్థము కాలేదు.

(4) ప్రభుత్వానికి పరిపాలనా లక్ష్యాలు ఉంటాయి. ఆ లక్ష్యాల సాధనకు పరిపాల కులు కృషి చేయాలి. ప్రభుత్వ లక్ష్యాలు తప్పనిసరిగా నెరవేర్చబడాలి అంటే తప్పక సాధించబడాలి.

(5) ప్రభుత్వ పాలనలో నిర్ణయాలు తీసుకున్నప్పుడు, ఎటువంటి తొందరపాటు చర్యలు పనికిరావు. విపరీత ధోరణిలో పాలకులు తీసుకునే చర్యలు ఎన్నటికీ మంచి ఫలితాలను అందించలేవు.

(6) ముఖ్యంగా శాంతిభద్రతలు అనేవి రాజ్య ప్రగతికి ఉన్నతికి ఉపకరించాలి. ఈ ధోరణులు ఎదగడలపై ఆధారపడి ఉంటాయి. పాలకులకు రాజ్యంలోని శాంతి భద్రతల స్థాపన అనేది ముఖ్యాంశంగా ఉండాలని విదురుడు తెలియజేశాడు.

(7) మరో ముఖ్య విషయం ఏమిటంటే విదురడు జీవితంలో అత్యున్నత విజయాలు సాధనలో ప్రజలే కాదు, పాలకులు కూడా ఎల్లవేళలా సన్నద్ధంగా ఎలా ఉండాలో తెలియజేశాడు.

(8) మానవుని లక్ష్యసాధనలో ఎదురయ్యే సమస్యలు, స్వయం ప్రేరణతో ఎలా అధిగమించాలో సవివరంగా తెలియ జేసాడు.

(మిగతా... తరువాత సంచికలో)

*- బెహరా ఉమామహేశ్వర రావు (ఎం.ఎ, ఎం.ఇడి)*

*పార్వతీపురం మన్యం జిల్లా – 9290061336.*

## సమతుల్యత



*Giridhar is a spiritual seeker graced by realized Gurus Shri Badarinayanji and Leslie Temple Thurston.*

ధ్యానం చేసే వ్యక్తి సమతుల్యతకు ప్రత్యేక శ్రద్ధని ఇవ్వాలి. అతను బాధాకరమైన అనుభవాల యొక్క దుఃఖం లేదా నిరాశలో పడకుండా మరియు ఉత్తేజ పరిచే అనుభవాలకు ఉత్తేజ పడిపోకుండా ప్రశాంతతను కొనసాగించాలి. అతను తన మనస్సుకు అనుభవాలకు ఒడిగట్టకూడని శిక్షణ ఇవ్వాలి. గురు ముఖముగా తన ధ్యానాన్ని కొనసాగిస్తున్నప్పుడు అతను నిర్మలంగా మరియు సమస్థితిలో ఉంటాడు.

శ్రద్ధగల పరిశీలన ద్వారా దీనిని సాధించవచ్చు. ఒకరు ఉత్సాహాలకు మొగ్గు చూపవచ్చు. ప్రకృతి ధ్రువణాలతో నిండి ఉంది. ఉత్సాహాన్ని కోరుకునే జీవి దుఃఖాన్ని ఎదుర్కోవలసి వస్తుంది. ఎందుకంటే ప్రతి ఉత్సాహక చర్య నీరసానికి దారి తీస్తుంది. జీవి ఏ కోరిక లేనప్పుడు, అతను సమానమైన సమతుల్యతను కొనసాగించడానికి కట్టుబడి ఉంటాడు. ఒక్కసారి సాధకుడు విముక్తి మార్గంలో నడుస్తూ, మరియు నిశితమైన పరిశీలనను కొనసాగించడం ద్వారా, అనుభవాలు కేవలం మార్పులు మాత్రమే అని అవి వస్తూ పోతూ ఉంటాయి అని తెలుసుకుంటాడు. ఈ మార్పులకి ప్రత్యామ్నాయంగా ఏది మారదో దానిని అర్థం చేసుకోవాలి. అనేక ప్రాపంచిక అలవాట్లు సుఖానికి బానిసలను చేస్తాయని తెలుసుకోవడం, ద్వారా అతను త్వరగా సమస్థితిని చేరుకోగలడు. ప్రజలు నిరంతరం ప్రాపంచిక సుఖాలలో నిమగ్నమై ఉంటారు. రుచికరమైన ఆహారం లేదా పానీయం, ఉత్తేజకరమైన సంభాషణ లేదా ప్రేరణ కలిగించే కార్యకలాపం వంటి అంశాలు, ఆ విధమైన ప్రతి విషయం మారువేషంలో సుఖమయముగా కనిపిస్తాయి. ఎవరైనా నిశితంగా గమనిస్తూ ఉంటే, అతని మనస్సు విభిన్న అనుభవాలను అందించే థ్రిల్స్ కోసం చలించదు.

మనస్సు భయాలు మరియు కోరికలలో చిక్కుకుపోతుంది. ఏ విధంగా కోరికలలో చిక్కుకోకుండా జాగ్రత్త వహించాలో, అతను అదే విధముగా భయాలలో చిక్కుకోకూడదు. మనస్సు నిరంతరం భయాల హెచ్చరికలను తెచ్చిపెడుతుంది. మనసులో వచ్చే 1000ల భయాలు నిజము కావు. అందుకే సమస్యల నుండి రక్షించడానికి భగవంతుడు ఒకడు ఉన్నాడని ఒక విశ్వాసాన్ని కొనసాగించాలి. సాధకుడు నమ్మకంతో ఉండడము అవసరం. పరిసరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి, మరియు భయాలకు ఆజ్యం పోయకూడదు. భయాలను మరియు కోరికలను జయించే సాధకుడు విముక్తికి దగ్గరగా ఉంటాడు. అతను తన మనస్సును శరణాగతిలో ఉంచి దైవసంకల్పానికి తావు అవుతాడు.

# "మీ మాట"

*"మీ మాట" అనేది పాఠకులు వారి అభిప్రాయాలు, సూచనలు మరియు అటు మన సమాజం నుండిగానీ ఇటు లేఖ నుండి గానీ వారి ఆకాంక్షలను వ్యక్తీకరించడానికి ఒక పేజీ.*

*మీ ఉత్తరము మీకు వీలుని బట్టి ఆంగ్లం, తెలుగు లేదా రెండింటిలోనూ ఉండవచ్చు. మీరు మీ ఉత్తరాన్ని ఈమెయిల్‌కి lekha@skiv. online లేదా WhatsApp 8712715448 లేదా 8074800939 పంపవచ్చు.*

నమస్తే.

జూలై నెల 'లేఖ' లో హైదరాబాద్ లోని శిష్టకరణాల ఐకమత్యం ఆవశ్యకతను వివరిస్తూ అందుకు ఐక్యవేదిక చేస్తున్న కృషి గురించి శ్రీ నరహరినాథ్ శేఖరమంత్రి గారు బాగా వివరించారు. అలాగే రాజకీయరంగంలో శిష్ఠకరణాల గురించి సమాచారం అందించడం హర్షణీయం.

*- బాసంగి సురేశ్, హైదరాబాద్*

***

శిష్టకరణ బంధుజనంలో విశేష ప్రాచుర్యంపొంది దేశవిదేశాల్లో కూడా శిష్టకరణాలందరూ ప్రతినెలా చదువుతున్న శిష్టకరణం లేఖ డిజిటల్ మాసపత్రిక నాలుగో సంచిక మార్చి 2021 నుండే రాజకీయాలలో శిష్టకరణాలు అనే ప్రత్యేక పేజీ శీర్షిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్థానిక ఎన్నికలలో సర్పంచ్ లుగా, వార్డు మెంబర్లుగా మన శిష్టకరణాల అభ్యర్థులు విజయకేతనం ఎగురవేసిన వార్తలతో శుభారంభం అయినది. అది జూలై2024 నెల లేఖ లో నాలుగు పేజీలు ఆక్రమించి మనవారి రాజకీయచైతన్యం గురించి ప్రస్ఫుటం చేసింది. ఇది లేఖవారి గొప్పపనితనానికి మచ్చుతునక. లేఖలో ఈ రాజకీయాలలో మనవారు పేజీలు చూసి చాలామంది స్ఫూర్తిపొందారని కూడా నమ్మకం.

ఈ విజయానికి కారణం ఆ పేజీలకు తగిన ప్రాముఖ్యతనిచ్చిన శ్రీ జేవీచంద్రబాబుగారికి ప్రత్యేకంగా అభినందనలు. లేఖ టీమ్ సభ్యులందరికి అభినందనలు, శుభాకాంక్షలు.

*పోలుమహంతి ఉమామహేశ్వరరావు*
*అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం(63/1979)*
*మరియు కార్యవర్గసభ్యులు.*

***

లేఖ పూర్తిస్థాయి పత్రిక స్థాయికి చేరుకుంది. మొదటి పేజీ నుండి చివరి పేజీ దాకా ఆసక్తికరంగా, ఆలోచింపజేసే విధంగానూ లేఖను రూపొందిస్తున్న సంపాదక వర్గానికి అభినందనలు.

*- శ్రవణ్ రాయగఢ, USA*

***

లేఖ యొక్క జూలై సంచిక సమయానికి అందుకొని, లోతైన విషయాలను చదవడం నాకు చాలా ఆనందంగా అనిపించింది. సత్యసంధమైన మరియు నేరుగా ఉన్న ఎడిటోరియల్ ప్రశంసనీయమైనది. అందులో ప్రస్తుతించిన సలహాతో పూర్తిగా అంగీకరించి, ఐక్యతే శక్తి అని అంటాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరియు ఆల్ ఇండియా స్థాయిలో కూడా ఇలాంటి పరిస్థితి నెలకొనడం, మా సమాజం సంక్షేమం కోసం సక్రమంగా పరిష్కరించబడాల్సిన అవసరం ఉంది. APలో ఇటీవల కూటమి దృక్పధాన్ని అనుసరించడానికి SKIV కీలకపాత్ర పోషించవచ్చు. ప్రాంతీయ రాజకీయాల్లో శిష్టకరణాల యాక్టివ్ ఇంగేజ్మెంట్ గురించి చదవడం హృదయాన్ని హత్తుకొనే అంశం, ఇది మన సఫలతను కూడా పెంచవచ్చు.

లేఖ తన ఎడిటోరియల్ మరియు మద్దతు బృంద సభ్యుల వివరాలను ప్రతీ నెలా ఒకటి లేదా రెండు సభ్యుల పరిచయాలు పంచుకోవాలని సూచిస్తున్నాను.

"స్కివ్ లేఖ" అవార్డుల గురించి మీ వివరమైన ప్రకటన కోసం మేము ఎంతో ఎదురుచూస్తున్నాము.

మా సమాజం సభ్యుల మరణ వార్తల కోసం ఒక పేజీని వాట్సాప్ పోస్ట్ల ద్వారా సేకరించి చేర్చాలని సూచిస్తున్నాను.

సాదరంగా శుభాకాంక్షలతో,

- *డాక్టర్ చౌదరి ప్రసాద్, బెంగళూరు*

డియర్ సర్,

నేను ఈ మాసపత్రిక "లేఖ" చదువుతున్నాను, ప్రచురణ యొక్క నాణ్యత, విషయాలు మరియు లేఅవుట్ ను అభినందిస్తున్నాను. ఎడిటోరియల్ టీం పెట్టిన సమయం, శక్తి, విలువైన ఇన్ పుట్స్ వల్లనే ఇది సాధ్యమైంది.

శిష్టకరణం కమ్యూనిటీకి చెందిన ప్రముఖ మరియు ప్రసిద్ధ సభ్యుల "సంతాప" కాలమ్ ను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని నేను మిమ్మల్ని కోరుతున్నాను. రెండవది, మీరు కాబోయే వధూవరుల గురించి ప్రతి నెలా సమాచారాన్ని ప్రచురిస్తున్నారు. ప్రశంసనీయమైన సేవా ప్రయత్నం! కానీ మన కమ్యూనిటీ ప్రజలలో విపరీతమైన వరకట్న వ్యవస్థ వల్ల నిరుపేదలు ఈ సమాచారాన్ని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. ముఖ్యంగా ఏపీలో పలు చోట్ల ఏర్పాటు చేసిన సభల్లోనూ ఇదే పరిస్థితి. వ్యవస్థలోని దురాచారాలను పాఠకులకు అవగాహన కల్పించడానికి, వ్యవస్థను విడనాడే ప్రయత్నం చేయడానికి "లేఖ" కాలమ్స్ ను ఉపయోగించడం సాధ్యమవుతుందా? మంచి జీతాలు ఉండి లేదా ఇతరత్రా ధనవంతులైన వరులు కూడా ఇప్పటికీ భారీ కట్నం కోసం నగదు రూపంలో లేదా వస్తు రూపంలో పట్టుబడుతున్నారు.

మీ ప్రయత్నాల ద్వారా ఏ కొద్ది మంది నిరుపేద తల్లిదండ్రులకు ప్రయోజనం చేకూరినా మీరు గౌరవప్రదమైన సేవ చేసిన వారవుతారు. ఎడిటోరియల్ టీంలో తెలివైన మరియు చురుకైన సమూహం ఉంటుంది కాబట్టి, ఈ విషయంపై తల్లిదండ్రులు మరియు వరులకు అవగాహన కల్పించడానికి మీరు ఆచరణీయమైన మరియు ఆచరణాత్మక మార్గాన్ని రూపొందిస్తారని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను.

నమస్కారాలు

*ఎన్ ఆర్ బి పట్నాయక్*
*రిటైర్డ్ జి.ఎం.*
*స్టేట్ బ్యాంక్.*

## శ్రీ కనకరాజు ధన్యవాదములు



శ్రీ సదాశివుని లక్ష్మణ రావు గారు 5-7-2024 నాడు మన శిష్టకరణప్రముఖులు, సేవాతత్పరులు, రిటైర్డు అగ్రికాలేజి ప్రిన్సిపాల్ మరియు సైంటిస్టు అయిన డాక్టర్ ఆరికతోట కనకరాజు గారిని విశాఖపట్నం లోని లాకాలేజి రోడ్ లోగల వారిఅబ్బాయి ఫ్లాట్ నందు కలిసి వారు చేస్తున్న సేవాకార్యక్రమాల గురించి, శిష్టకరణ సంఘాల స్థితిగతుల గురించి వివరంగా చర్చించడం జరిగినది. తదుపరి వారు కూడా పీ.యమ్.పాలెంలోని మా ఫ్లాట్ నకు విచ్చేసి ఒక గంట మాటాడుకుని వెళ్ళడం జరిగినది. వీరికి అభినందనలు తెలియజేస్తూ మరిన్ని సంఘసేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరుకుంటున్నాను.

మన శిష్టకరణంలేఖ పత్రిక అంటే చాలా అభిమానం వీరికి. వీరి నిరంతర సేవాకార్యక్రమాల గురించి లేఖలో ప్రతినెలా ఒక పేజీ కేటాయించినందుకు, ప్రతినెలా వీరుచేస్తున్న కార్యక్రమాలు గురించి దేశవ్యాప్తంగా తెలియజేస్తున్నందుకు లేఖ టీమ్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

# త్వరలో వస్తోంది...

# లేఖ ఏన్యువల్ అవార్డ్స్



మొత్తం 11 కేటగిరీల అవార్డులను ఖరారు చేశాం. మొదటి 8 అవార్డులకు ఎవరైనా సిష్టకరణాన్ని నామినేట్ చేసే ప్రక్రియ ద్వారా ఉంటుంది. మిగతావి ప్రముఖ వ్యక్తులు, లేఖా బృందం సిఫార్సు మేరకు ఉంటాయి.

**#1. దాతృత్వ ప్రభావ పురస్కారం (వ్యక్తులకు)** - దాతృత్వం మరియు సామాజిక సేవలో ఉన్న వ్యక్తుల కొరకు

**#2. దాతృత్వ ప్రభావ పురస్కారం (టీమ్)** - దాతృత్వం మరియు సామాజిక సేవలో గ్రూపులు/ సంఘాలకు

*పై 2 అవార్డుల మూల్యాంకన ప్రమాణాలు:* 1. సమయం మరియు వనరుల ద్వారా స్థిరమైన సహకారం; 2. లబ్ధిదారులపై అర్థవంతమైన ప్రభావం 3. శిష్టకరణముల అభ్యున్నతిపై దృష్టి

**#3. లేఖ సాహిత్య పురస్కారం** - కవులు మరియు రచయితలకు

*మూల్యాంకన ప్రమాణాలు:* 1. అర్థవంతమైన, ఆలోచనాత్మక మరియు సృజనాత్మక కంటెంట్; 2. అవార్డులు మరియు గుర్తింపు (ఏదైనా భాష); 3. సమకాలీన, సమృద్ధ రచనలు

**#4. అవుట్ స్టాండింగ్ ఎంటర్ ప్రెన్యూర్ అవార్డు** - బిజినెస్ లో వ్యక్తుల కొరకు

*మూల్యాంకన ప్రమాణాలు:* 1. విజయవంతమైన వ్యాపారం లేదా ఔత్సాహిక స్టార్టప్; 2. ఉపాధి కల్పన, ఎస్సీలకు ప్రయోజనం; 3. కార్పొరేట్ ప్రపంచంలో గుర్తింపు/ అవార్డులు

**#5. అసాధారణ ప్రతిభా పురస్కారం** - ఫైన్ ఆర్ట్స్ మరియు పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ లో ప్రతిభావంతులైన వ్యక్తుల కొరకు

**#6. ఉద్భవించు ప్రతిభా పురస్కారం** - పైన చెప్పినట్లే, కానీ యువ కళాకారుల కోసం

*పై 2 అవార్డుల మూల్యాంకన ప్రమాణాలు:* 1. విశిష్ట లేదా అసాధారణ ప్రతిభ; 2. రివార్డులు & గుర్తింపు (జాతీయ/ అంతర్జాతీయ); 3. స్ఫూర్తిదాయక అవుట్ పుట్, లేదా మెంటరింగ్ రికార్డ్

**#7. విశిష్ట యూట్యూబర్ అవార్డు**

మూల్యాంకన ప్రమాణాలు: 1. కంటెంట్ నాణ్యత, సముచిత ప్రాంతాలను పరిష్కరించడం; 2. ఆడియన్స్ ఎంగేజ్మెంట్, మెట్రిక్స్ అండ్ అనలిటిక్స్; 3. ఇతరులపై ప్రభావం మరియు ప్రభావం

**#8. విశేష కీర్తి కిరీట అవార్డు** - జాతీయ/ అంతర్జాతీయ వార్తలలో వ్యక్తులకు

మూల్యాంకన ప్రమాణాలు: 1. సాధన యొక్క ప్రాముఖ్యత; 2. కమ్యూనిటీ ఇంపాక్ట్, ఆదర్శవంతమైన వ్యక్తిత్వం; 3. బహుళ విజయాలు, లేదా శాశ్వత ప్రభావం

**#9. శిష్ట విభూషణ్ అవార్డు** - ఘనమైన వారసత్వాన్ని అందించిన శిష్టకరణాలకు

మూల్యాంకన ప్రమాణాలు: 1. నాయకత్వం మరియు మార్గదర్శకత్వం; 2. కమ్యూనిటీ డెవలప్మెంట్; 3. శిష్టకరణ సమాజంలోని బలహీన వర్గాలకు సేవ; 4. దీర్ఘకాలం పాటు సహకారం;; 5. వారసత్వం మరియు ప్రభావం

**#10. శిష్ట భూషణ్ అవార్డు** - సమాజానికి సేవ చేస్తున్న సమకాలీన శిష్టకరణాలకు

మూల్యాంకన ప్రమాణాలు: 1. శిష్టకరణ సమాజానికి గణనీయమైన సహకారం; 2. దీర్ఘకాలం పాటు సహకారం; 3. చిన్న సేవలు చేస్తూ కొనసాగించడం

**#11. లేఖ కృతజ్ఞత అవార్డ్**

బ్రాండ్ ను యాక్టివ్ గా ఉంచే విషయంలో లేఖ/ఎస్ కెఐవి ఆన్ లైన్/ఆఫ్ లైన్ కు నిరంతరం సహకారం అందించినందుకు గుర్తింపుగా ప్రత్యేక పురస్కారం.

త్వరలో తుది ప్రకటన కోసం వేచి చూడండి!

*(వాణిజ్య ప్రకటన)*

**SPECIFICATIONS**

| | |
|---|---|
| 1. Structure | : R.C.C. Framed Structure. |
| 2. Super Structure | : Brick walls in CM (1:6),outer 8"tk.Internal walls 4"thk. |
| 3. Plastering | : Two coats plastering with sponge finish in CM. (1:6),smooth finish with Putty inside, out side sponge finish. |
| 4. Main Door | : Teak wood frame and teak shutter |
| 5.Internal Doors | : Teak wood Frames and Mambrane doors |
| 6. Windows | : UPVC windows with iron grills. |
| 7. Kitchen | : Granite top on platform, 2 feet height ceramic tiles dado on platform and s.s. sink. |
| 8. Toilets | : Ceramic tiles dadoo upto 6 feet, ceramic tiles flooring, wall mixture and EWC and IWC with flush tanks in toilets. |
| 9. Flooring | : 2'/2' Vitrified tiles in all rooms. Granite flooring in corridors and staircase, Cement flooring on terrace, parking tiles in parking area. |
| 10. Colouring | : Emullssion to inside rooms, ace to outside of the building. Enamel paint to doors. |
| 11. Electrical | : Concealed copper wiring with adequate points in all rooms. modular switches will be use, A/C Provision in bed rooms, geycer provision in toilets. |
| 12. Sewage and Plumbing | : As per site conditions and bore well water with overhead tanks with sufficient capacity. |
| 13) Lift | : 6 passengers ( standered make) |











Block B




మన కమ్యూనిటీకి చెందిన ప్రముఖ బిల్డర్ శ్రీ ఏలూరి అరుణ్ ప్రమోట్ చేసిన ఈ వెంచర్ లో శిష్టకరణం కొనుగోలుదారులకు ప్రత్యేక డిస్కౌంట్ ఇవ్వబడుతుంది. షరతులకు వర్తిస్తాయి. వివరాలకు ఇవ్వబడ్డ నెంబరుకు కాల్ చేయండి.


Block A


Block C






# Ikya Vedika Page




## లేఖకు సబ్ స్క్రైబ్ చేయడం ఎలా?

ప్రతి నెలా మొదటి ఆదివారం శిష్టకరణం లేఖను 100కు పైగా శిష్టకరణం వాట్సప్ గ్రూపుల్లో పోస్ట్ చేస్తున్నాము. మీరు ఇప్పుడు నెలనెలా వచ్చే శిష్టకరణం లేఖ (ఆంగ్లం మరియు తెలుగు) యొక్క మీ వ్యక్తిగత కాపీకి (ప్రస్తుతం ఉచితం) సబ్ స్క్రైబ్ చేయవచ్చు.

1) మీరు ఏ శిష్టకరణం వాట్సప్ గ్రూప్లో మెంబర్ కాకపోతే మీ పర్సనల్ వాట్సప్ నెంబరుకు ప్రతి నెలా లేఖను పంపగలము. ఈ విషయమై సదాశివుని లక్ష్మణరావును 92477 83307 నెంబరులో సంప్రదించవచ్చు.

2) మీకు వాట్సప్ నెంబర్ లేకపోతే మీ పర్సనల్ ఈమెయిల్ కు ప్రతి నెలా లేఖను పంపగలము. ప్రస్తుతం మేము మా వద్ద రిజిస్టర్ చేసుకున్న ముగ్గురు ఇమెయిల్ సబ్స్క్రైబ్లకు పంపుతున్నాము. ఈ విషయమై lekha@skiv.online కు ఇమెయిల్ పంపండి.

ఇదే కాక ప్రతి నెలా శిష్టకరణం ఐక్యవేదిక ఫేస్ బుక్ పేజీ లో మరియు వెబ్ సైట్ ఆర్కైవ్స్ లో కూడా శిష్టకరణం లేఖను పోస్ట్ చేయడం మీరు గమనించవచ్చు.

## అంతర్జాలంలో ఐక్యవేదిక

https://skiv.online
https://sistakaranam.org

https://skiv.online/VivahaVedika

facebook
https://www.facebook.com/sistakaranam.community

కో-ఆర్డినేటర్:
భరత్ వికాస్
82976 71717

కో-ఆర్డినేటర్:
నరేష్ డి
96405 67625

కో-ఆర్డినేటర్:
యజ్ఞ వివేక్
63018 56878

## ఇతర ఐక్యవేదిక సభ్యులు

నాగుమంత్రి మహేశ్వర్
శ్రీనివాస లుంబూరు
మంత్రి బాల గంగాధర్
సురేష్ డబ్బీరు
రాజేష్ అంపాలం
చంద్రమౌళి డబ్బీరు
అవిలాల శ్రీధర్

## కీ.శే. శ్రీ వీణం వీరన్నకు నివాళి

ఇటీవల ఐక్యవేదిక సభ్యులు నరహరినాథ్, నరసింహారావు, చంద్రబాబు, నరేష్ మరియు కుటుంబ సభ్యులు శ్రీ మంత్రి బాలగంగాధర్ దివంగత శ్రీమతి శిరీష వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనడానికి రాజమండ్రి వచ్చారు. సర్ ఆర్థర్ కాటన్ వద్ద పనిచేసిన మన శిష్టకరణం ఇంజనీర్ కీ.శే. శ్రీ వీణం వీరన్న జ్ఞాపకార్థం కళాఖండాలను చూడాలనే నిర్దిష్ట ఉద్దేశ్యంతో గోదావరి నదిపై ధవళేశ్వరం బ్యారేజీ నిర్మాణ కాలం నుండి చిత్రాలు, పనిముట్లు మరియు నమూనాలను భద్రపరిచే "సర్ ఆర్థర్ కాటన్ మ్యూజియం" ను సందర్శించడానికి వారు సమయం తీసుకున్నారు. "ఆనకట్ట నిర్మాణ సారథులు"లో ఒకరిగా ఆయనకు మ్యూజియం నివాళులు అర్పించడం చూసి వారి హృదయాలు గర్వంతో ఉప్పొంగిపోయాయి.














